



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX



విలేకరులు కావలెను

(నంది) తెలుగు పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గణమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్న వారికి ఆహ్వానం పలుకుతుంది

సంప్రదించాల్సిన చిరునామా

సెల్ : 9849499960,9059696959



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 164 | గురువారం 12-06-2025 | పేజీలు : 12 | వెల-3


- అనుమతులిస్తే.. అలుసుగా తీసుకుంటారా!
- మహిళలు, పోలీసులపైనే రాళ్ల దాడి చేస్తారా?
- జగన్ ఉద్దేశం రైతు సమస్యలు కాదు
- అలజడి సృష్టించి ఉనికి చాటుకునే యత్నం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం
- పొదిలి ఘటనపై చంద్రబాబు సీరియస్
- చట్టపరంగా చర్యలకు డీజీపీకి ఆదేశం




# పరామర్శకని వెళ్లి.. అరాచకమేంటి

2లో

## గంజాయి వివాదంలో చిక్కుకున్న సింగర్ మంగ్లీ?

### మంగ్లీపై కేసు నమోదు చేసిన పోలీసులు



ప్రముఖ సింగర్ మంగ్లీ పుట్టి రోజు వేడుకల్లో గంజాయి కలకలం రేగింది. ఈ వేడుక ల్లో భారీగా గంజాయి, విదేశీ మద్యాన్నిపోలీసులు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ పార్టీకి హాజరైన పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ పాజిటివ్‌గా తేలినట్లు సమాచారం. సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకలు జూన్ 10 పదవ తేదీ మంగళవారం నిర్వహించగా.. అదే మంగళవారం సాయంత్రం ఆమె చేవెళ్లలోని త్రిపుర రిసార్టులో బర్త్ డే పార్టీని ఇచ్చింది.

2లో



# కూటమి పాలనపై సానుకూలత


- మెజారిటీ ప్రజల్లో సంతృప్తి
- పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్‌ల పంపిణీ, ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ, మద్యం, ఇసుక విధానాలపై హర్షం
- గత ప్రభుత్వంలో భయంతో బతకాల్సి వచ్చేదని, ఈ ప్రభుత్వంలో ఆ అవసరం లేదన్న మెకానిక్
- ప్రస్తుతం చేతినిండా పని దొరుకుతోందన్న తాపీమేస్త్రి
- మిశ్రమ స్పందన వెలిబుచ్చిన మరికొందరు
- సంక్షేమ పథకాలన్నీ అమలు చేయకపోయినా, ప్రభుత్వ నిర్ణయాలు బాగున్నాయని కితాబు
- హామీలన్నీ ఇంకా పూర్తిగా నెరవేర్చలేదని ఇంకొందరి అసంతృప్తి
- నిరుద్యోగ భృతి గురించి ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించిన యువకుడు
- రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై నేటికి ఏడాది

2లో

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజల్లో సానుకూలత కనిపిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర?యాలు, అమలు చేస్తున్న పథకాలపై మెజారిటీ ప్రజలు సంత ృప్తితో, ఉన్నారు. కొందరు మాత్రం పథకాలు సరిగా అమలు చేయడం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నారు. గత ప్రభుత్వంలో కొన్ని రకాల భయాలు, ఆందోళనలు ఉండేవని, ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదని మరికొంతమంది అన్నారు. ఇప్పటికే కొన్ని సంక్షేమ పథకాలను అమలు చేశారని, మరికొన్నింటిని అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని, అందుకు మరింత సమయం ఇవ్వాలని ఇంకొందరు పేర్కొంటున్నారు. మొత్తంగా చూస్తే అత్యధికులు సంత ృప్తిని, కొందరు అసంత ృప్తిని వ్యక్తంచేయగా, ఇంకొందరు పర్వాలేదన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పాటై గురువారం నాటికి ఏడాది అవుతోంది. ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. వివిధ వర్గాలకు చెందిన వారి అభిప్రాయాలను సేకరించారు.

## కృష్ణంరాజు అరెస్టు



- కేసు నమోదుతో అజ్ఞాతవాసం..
- శ్రీకాకుళం నుంచి వస్తుండగా పట్టుకున్న విశాఖ పోలీసులు
- రోడ్డు మార్గంలో తుళ్లూరుకు తరలింపు.. నేడు మంగళగిరి కోర్టులో హాజరు

2లో

## చదువుకునే పిల్లలందరికీ 'తల్లికి వందనం

- కొత్త విద్యా సంవత్సరం వేళ 'తల్లికి వందనం' పథకానికి సీఎం ఆమోదం
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి సందర్భంగా ఈ పథకం అమలు
- చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ప్రతి తల్లికీ లబ్ధి
- 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8745 కోట్లు జమ
- సూపర్ సిక్స్ హామీల్లో మరొకటి నెరవేరిందని మంత్రి లోకేశ్ వెల్లడి
- ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 అమలు

2లో



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందఠరేగా, విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ విద్యార్థుల తల్లులకు శుభవార్త అందించింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకం అమలుకు ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేశారని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్

## నేటి నుంచే బడులు



- తొలిరోజే విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ
- 233 రోజులు బడి.. 83 సెలవులు
- 2025 అకడమిక్ క్యాలెండర్ విడుదల
- పాఠశాలల పునఃప్రారంభానికి మోగిన గంట
- విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ నేటి నుంచే
- గణితానికి అత్యధికంగా 40 పీరియడ్లు
- పతి శనివారం నో బ్యాగ్ డే
- అన్ని పరీక్షలూ రాసేది ఒక్క పుస్తకంలోనే
- మార్చి 16 నుంచి టెన్త్ పబ్లిక్ పరీక్షలు

2లో

బడికి వేళయింది. గురువారం నుంచి బడి గంట మోగనుంది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 35 లక్షల మంది విద్యార్థులకు నేటి నుంచే విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీని ప్రభుత్వం ప్రారంభించనుంది. కిట్‌లో బ్యాగు, యూనిఫాం, బూట్లు, సాక్సులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బెల్టు, డిక్షనరీ ఉంటాయి. అలాగే పాఠశాలల్లో నేటి నుంచి

# పరామర్శకని వెళ్లి.. అరాచకమేంటి

రైతులకు పరామర్శ పేరుతో ప్రకాశం జిల్లా పొదిలిలో వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ శాంతిభద్రతల సమస్య సృష్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేరుతో పర్యటనలకు వెళ్లి ఈ అరాచకాలేమిటని నిలదీశారు. మహిళలు, పోలీసులపై రాళ్లు వేస్తారా? అని మండిపడ్డారు. దాడులకు పాల్పడిన వాళ్లపై ఆధారాలు సేకరించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీహరీష్ కుమార్ గుప్తాను సీఎం ఆదేశించారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర విషయంలో పరామర్శ పేరుతో బుధవారం జగన్ చేసిన రాజకీయ యాత్రలో వైసీపీ శ్రేణులు రాళ్లతో మహిళలపై దాడులకు దిగడంపై సీఎం సీరియస్ అయ్యారు. 'రైతుల పరామర్శకు వెళ్తే జిల్లావ్యాప్తంగా జనసమీకరణ ఎందుకు? వెళ్లింది రైతుల కోసమా? లేక దాడుల కోసమా? నా ప్రభుత్వంలో ఇలాంటి అరాచకాలకు తావు లేదు. ప్రజా సమస్యల పేరుతో జనంలోకి వెళ్లి, లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారు. ఆంక్షలు లేకుండా అనుమతులు ఇస్తుంటే.. దాన్ని అలుసుగా భావిస్తారా! అనుమతులను దుర్వినియోగం చేస్తారా? జగన్ పర్యటనలు చూస్తుంటే.. తన ఉద్దేశం రైతు సమస్యలు కాదు. అలజడి సృష్టించి ఉనికి చాటుకునే ప్రయత్నమేనని అర్థమవుతోంది. రాజకీయ ఎజెండాతో చేసే ఇలాంటి పోకడలను అంగీకరించేది లేదు' అని సీఎం స్పష్టం చేశారు. సమస్య ఉంటే నిరసన తెలపడానికి, పరామర్శకు వెళ్లడానికి అభ్యంతరం లేదని, ప్రభుత్వం ఎక్కడా అనుమతులు నిరాకరించడం లేదని తెలిపారు. కానీ, ప్రతి పర్యటనలో వాళ్లు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వాళ్లు ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి అనుమతి ఇస్తున్నాం.అలా అని రాజకీయ ముసుగులో నేరాలు చేస్తానంటే మాత్రం సహించేది లేదు. ఇలాంటి విషయాల్లో పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలి. శాంతిభద్రతల సమస్య సృష్టించి, రాళ్ల దాడి చేసి, పోలీసులతోపాటు పలువురు గాయపడటానికి కారణమైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి' అని డీజీపీని సీఎం ఆదేశించారు. 'జగన్ సొంత టీవీ చానెల్‌లో మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా నీచమైన వ్యాఖ్యలు చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా మహిళలు భగ్గుమన్నారు. ఆ వికృత వ్యాఖ్యలను, ప్రచారాన్ని అన్ని వర్గాలు ఖండించాయి. అయితే జగన్ మాత్రం ఇప్పటికీ వాటికి క్షమాపణ చెప్పకపోగా ఎదురుదాడి చేస్తున్నారు. ఇలాంటి వాళ్లు నాయకులుగా చలామణి అవుతానంటే ఎలా? ప్రజలు ఎలా అంగీకరిస్తారు? ఆడబిడ్డలు నిరసన వ్యక్తం చేస్తే.. వారిపై దాడులు చేస్తారా?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కూటమి పాలనపై సానుకూలత

**ఈ అంశాలపై సంతృప్తి..** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్‌ల పంపిణీ, ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ, మద్యం, ఇసుక వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర?యాలను ప్రజలు సమర్థిస్తున్నారు. వీటితోపాటు రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు అభివృద్ధి బాటలో నడిపేందుకు శ్రమిస్తున్న తీరు పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో భయంతో బతకాల్సి వచ్చేదని, ఈ ప్రభుత్వంలో ఆ అవసరం లేదని ఎంవీపీ కాలనీకి చెందిన మెకానిక్ గురునాయుడు పేర్కొన్నారు. గతంలో భూ ఆక్రమణలు గురించి పెద్దఎత్తున చర్చ జరిగేదని, ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదన్నారు. నాడు భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు పని దొరకని పరిస్థితి ఉండేదని, ఇప్పుడు పని దొరుకుతోందని ఇసుకతోటకు చెందిన తాపీమేస్త్రి వై.అప్పలస్వామి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక కృత్రిమ కొరత సృష్టించి పనుల్లేకుండా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం చేసేందుకు పని దొరుకుతోందని, మద్యం ధర తగ్గించడంతోపాటు మంచిది విక్రయిస్తున్నారంటూ ఆనందాన్ని వ్యక్తంచేశాడు. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నారని, ఇప్పటికే గ్రూప్-2, కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియ పూర్తిచేశారని హెచ్‌బీ కాలనీకి చెందిన ఎస్.నాగరాజు అనే నిరుద్యోగి పేర్కొన్నాడు. పాలన బాగుందని కితాబిచ్చాడు. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చారని, అమ్మ ఒడి వేస్తామని ఇప్పటికే ప్రకటించారని, పాలన చాలా బాగుందని కృషా? కాలేజీ ప్రాంతానికి చెందిన ఎస్.దాక్షాయణి అనే గృహిణి పేర్కొన్నారు.

**మిశ్రమ స్పందన అందుకే..** కొన్ని సంక్షేమ పథకాలను ఇంకా అమలు చేయకపోవడంపై అసంతృప్తి ఉన్నా, కొన్ని నిర?యాలను మాత్రం కొన్నివర్గాలు సమర్థిస్తున్నాయి. సంక్షేమ పథకాలన్నీ అమలు చేయకపోయినా, ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చారని జగదాంబ సెంటర్ ప్రాంతానికి చెందిన ఎం.లక్ష్మి అభిప్రాయపడ్డారు. అమ్మ ఒడి, ఇతర పథకాలు కూడా అమలు చేస్తే బాగుంటుందని, ఏడాది పాలన పర్వాలేదన్నారు. కోట్లాది రూపాయలు అప్పులు చేసి రాజధానికే పెడుతున్నారని, మిగిలిన ప్రాంతాలపై దృష్టిసారించాలని ప్రైవేటు ఉద్యోగి తాలాడ శివకృష? పేర్కొన్నారు. అయితే పాలనలో మాత్రం పారదర్శకత పెరిగిందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేస్తోందని, అయితే అభివృద్ధిని మాత్రం పరుగులు పెట్టించేలా నిర?యాలు తీసుకుంటున్నారని సీతమ్మధారకు చెందిన నరసింహ అన్నారు.

**ఈ నిర్ణయాలపై వ్యతిరేకత..** సంక్షేమ పథకాలను ఇంకా పూర్తిగా అమలు చేయకపోవడంపై కొందరు అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆటో డ్రైవర్లను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని, ఫైన్లు వేయడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని ఆటో డ్రైవర్ లక్ష్మణరావు పేర్కొన్నాడు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకూ ఆ దిశగా చర్యలు చేపట్టలేదని రాజేంద్రప్రసాద్ వెల్లడించాడు. నిరుద్యోగులు ఎంతమంది ఉన్నారో గుర్తించే ప్రక్రియను కూడా చేపట్టలేదని, మరి నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారని ప్రశ్నించాడు. ప్రజలకు స్కీమ్స్ అందిస్తే వ్యాపారాలు జరుగుతాయని, పాలన ఆశించిన స్థాయిలో లేదని కె.రాజు అనే వ్యాపారి అసంతృప్తి వ్యక్తంచేశారు.

## నేటి నుంచే బడులు

సంసిద్ధత కార్యక్రమాలు చేపడతారు. అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభిస్తారు. ఇక, ఈ విద్యా సంవత్సరంలో 233 రోజులు బడులు నిర్వహిస్తారు. 83 రోజులు వివిధ రూపాల్లో సెలవులు ఉంటాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ 2025-26 విద్యా సంవత్సరానికి అకడమిక్ క్యాలెండర్ విడుదల చేసింది. ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలకు వేర్వేరుగా క్యాలెండర్లు రూపొందించింది. సెప్టెంబరు 24 నుంచి అక్టోబరు 10 వరకు దసరా సెలవులు, జనవరి 10 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయి. సబ్జెక్టుల వెయిటేజీని పరిశీలిస్తే గణితం సబ్జెక్టుకు అత్యధికంగా 40 పీరియడ్లు కేటాయించారు. తెలుగుకు 30, హిందీకి 25, ఇంగ్లీష్‌కు 30, బయాలజీకి 30, ఫిజిక్స్‌కు 18, సోషల్‌కు 30 పీరియడ్లు కేటాయించారు. నవంబరు 10 నుంచి 19 వరకు సమ్మేటివ్ అసెసమెంట్-1 పరీక్షలు, ఏప్రిల్ 6 నుంచి 15 వరకు సమ్మేటివ్ అసెసమెంట్-2 పరీక్షలు జరుగుతాయి. పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రాథమిక తేదీలను ఈసారి ముందుగానే ప్రకటించారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగేలా షెడ్యూలు రూపొందించారు. మార్చి 2 నుంచి 12 వరకు టెన్త్ విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తారు. అలాగే పబ్లిక్ పరీక్షలకు ముందు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తారు.ఐదు నుంచి ఆరో తరగతికి వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా 40 రోజుల సంసిద్ధత కార్యక్రమం నిర్వహిస్తారు. టీచర్- విద్యార్థి మధ్య ఇంటరాక్షన్, వకాబులరీ బిల్డింగ్ లాంటి కార్యక్రమాలు ఇందులో ఉంటాయి. ఆరో తరగతి సాధారణ సిలబస్‌తో పాటు ఇది కొనసాగుతుంది.6-10 తరగతుల విద్యార్థులకు రాజ్యాంగం పుస్తకం కూడా ఇస్తారు. షెడ్యూలు ప్రకారం ప్రతినెలా అందులోని అంశాలపై బోధన కొనసాగుతుంది.8, 9, 10 తరగతుల విద్యార్థులను ఎంపిక చేసి అమరావతిలోని అసెంబ్లీలో స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహిస్తారు. విద్యార్థుల్లో రాజకీయ అక్షరాస్యతను పెంచడం దీని లక్ష్యం. క్షేత్రస్థాయిలో క్విజ్‌లు నిర్వహించి ఫైనల్‌గా రాష్ట్రస్థాయి అసెంబ్లీకి విద్యార్థులను ఎంపిక చేస్తారు.జూన్ 25, నవంబరు 25న మెగా పేరెంట్- టీచర్స్ సమావేశాలు నిర్వహిస్తారు. మరో ఐదు సాధారణ పేరెంట్- టీచర్ సమావేశాలు నిర్వహిస్తారు. గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా భాషా పండుగ నిర్వహిస్తారు. ఆగస్టు 28 నుంచి 30 వరకు ఈ కార్యక్రమం చేపడతారు. గురజాడ అప్పారావు, గుర్రం జాషువాల జయంతుల సందర్భంగా సెప్టెంబరు 21 నుంచి 29 వరకు తెలుగు భాషా వారోత్సవాలు నిర్వహిస్తారు.6- 9 తరగతుల విద్యార్థులకు ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ఉంటుంది. ఆ రోజుల్లో విద్యార్థులకు స్కిల్ టెస్ట్, క్లబ్ కార్యకలాపాలు, స్పోకెన్ ఇంగ్లీష్, వృత్తి విద్య, మాక్ పార్లమెంట్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్తగా విద్యార్థులకు అసెసమెంట్ బుక్‌లెట్ అందిచబోతున్నారు. ఈ బుక్‌లెట్‌లోనే విద్యార్థులు అన్ని పరీక్షలూ రాయాలి. టీచర్లు అందులోనే మార్కులూ వేస్తారు. దానివల్ల టీచర్లు, తల్లిదండ్రులు... విద్యార్థుల ప్రగతి ఎలా ఉంది అనేది ఆ పుస్తకంలో చూసి తెలుసుకోవచ్చు. ఒక్కో సబ్జెక్టుకు ఒక బుక్‌లెట్ ఉంటుంది.1-5 తరగతుల ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు, గణితంకు అత్యధికంగా 44 చొప్పున పీరియడ్లు కేటాయించారు. ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ఉంటుంది. గూగుల్ రీడ్ యాప్ ద్వారా ఇంగ్లీష్ వినడం, మాట్లాడటం నేర్పిస్తారు. వీరికి కూడా స్టూడెంట్ అసెసమెంట్ బుక్‌లెట్ ఇస్తారు. విద్యార్థులు అన్ని పరీక్షలు అందులోనే రాయాలి.

# కుర్చీ కోసం యూనస్ పాట్లు
# బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం

**బంగ్లాదేశ్‌లో అధికారం వీడని మహమ్మద్ యూనస్**
**వివాదాస్పద ఆర్డినెన్స్‌లతో ప్రజాస్వామ్య విలువల ఉల్లంఘన**
**తీవ్రంగా క్షీణిస్తున్న పత్రికా స్వేచ్ఛ్**
**జర్నలిస్టులపై నిర్బంధం**
**అవామీ లీగ్‌పై నిషేధం.. రాజకీయ కక్ష సాధింపేనన్న ఆరోపణలు**
**ఎన్నికల వాయిదాతో యూనస్‌పై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత**
**మయన్మార్ కారిడార్ ప్రతిపాదనతో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ**

**ఢాకా:** బంగ్లాదేశ్‌లో రాజకీయాలు రోజురోజుకు మరింత సంక్లిష్టంగా మారుతున్నాయి. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోంది. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత, రాజకీయ పార్టీలు, పౌర సమాజం, సైన్యం ఏకాభిప్రాయంతో ఏర్పడిన ఈ తాత్కాలిక ప్రభుత్వానికి యూనస్ ప్రధాన సలహాదారుగా బాధ్యతలు చేపట్టి పది నెలలు పూర్తయ్యాయి. గతంలోని ఆపద్ధర్మ ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా కొద్ది కాలమే ఉంటుందని, సమర్థవంతమైన పాలన అందించి, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తుందని అందరూ భావించారు. అయితే, యూనస్ సర్కారు ఈ రెండు లక్ష్యాలను సాధించడంలో విఫలమైందన్న విమర్శలున్నాయి. పైగా, వివిధ సంస్కరణల కమిషన్లను ఏర్పాటు చేసి, విస్తృతమైన రాజ్య సంస్కరణలకు పూనుకున్నట్లు కనిపిస్తోంది. యూనస్ తీసుకుంటున్న విధానాలు, నిర?యాలు దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తున్నాయని పరిశీలకులు అంటున్నారు. గత ఏడాది ఆగస్టు 5 నుంచి దేశాన్ని చుట్టుముట్టిన సంక్షోభాల నడుమ, యూనస్ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నడుస్తున్నట్లు కనిపిస్తోందని, ఇంత వ్యతిరేకత ఉన్నప్పటికీ ఆయన ఎందుకు పదవిని అంటిపెట్టుకుని ఉన్నారనే ప్రశ్న తలెత్తుతోంది. సైబర్ పరిరక్షణ ఆర్డినెన్స్, అంతర్జాతీయ నేరాల (ట్రిబ్యునల్స్) చట్ట సవరణ, ఉగ్రవాద వ్యతిరేక చట్ట సవరణ, ఎన్‌ఫోర్స్‌డ్ లా ఆర్డినెన్స్ వంటి రాజ్యాంగ విరుద్ధమైన సవరణలను ఆర్డినెన్స్‌ల ద్వారా తీసుకురావడం ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. ఎలాంటి ప్రజా సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా వీటిని ఆమోదించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా, ఈ చట్టపరమైన చర్యలు అవామీ లీగ్‌ను అణచివేయాలనే యూనస్ రాజకీయ కక్ష సాధింపు చర్యలుగా ప్రతిబింబిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో తీవ్రంగా దెబ్బతిన్న పత్రికా స్వేచ్ఛను పునరుద్ధరిస్తారని భావించినప్పటికీ, యూనస్ ప్రభుత్వం తెచ్చిన కొత్త సైబర్ పరిరక్షణ ఆర్డినెన్స్ కూడా అదే బాటలో నడుస్తోందని హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జర్నలిస్టుల అక్రిడిటేషన్‌ను రద్దు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. రైట్స్ అండ్ రిస్క్ అనాలిసిస్ గ్రూప్ (ఆర్‌ఆర్‌ఏజీ) నివేదిక ప్రకారం, గత ఎనిమిది నెలల్లో సుమారు 640 మంది జర్నలిస్టులు లక్ష్యంగా మారారు. కేవలం మే నెలలోనే 91 మంది వేధింపులకు గురయ్యారని లేదా దాడులకు గురయ్యారని ఆ నివేదిక తెలిపింది. జూలై తిరుగుబాటు, మాజీ ప్రభుత్వంతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో జర్నలిస్టులపై ఉగ్రవాదం, ఇతర క్రిమినల్ కేసులు నమోదు చేయడం పత్రికా స్వేఛను అణచివేసే ప్రయత్నమేనని విమర్శకులు అంటున్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆర్టికల్ 19 కూడా బంగ్లాదేశ్‌ను భావ ప్రకటనా స్వేఛ్ విషయంలో 'సంక్షోభ' దేశంగా వర్గీకరించింది. మే 11న ఆమోదించిన ఉగ్రవాద వ్యతిరేక చట్ట సవరణ, వ్యక్తులు, 'సంస్థల' ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలను నిషేధించే నిబంధనను చేర్చింది. కొన్ని రాజకీయ పార్టీల ఒత్తిడితో అవామీ లీగ్ 'కార్యకలాపాలను' నిషేధించేందుకు ప్రభుత్వం సిద్ధమైన నేపథ్యంలో, ఈ ఆర్డినెన్స్ రాజకీయ కార్యకలాపాలను అణిచివేసేందుకు ప్రభుత్వానికి అపరిమిత అధికారాలను కట్టబెడుతుందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆర్డినెన్స్ వచ్చిన మరుసటి రోజే అవామీ లీగ్‌ను అధికారికంగా రద్దు చేశారు. ఇది కూడా ప్రజా సంప్రదింపులు లేకుండా తీసుకున్న ఏకపక్ష చర్య. ఈ నిర?యం అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలకు దారితీయడమే కాకుండా, దేశీయంగా రాజకీయ విభజనలను మరింత తీవ్రతరం చేసింది. మయన్మార్‌లోని రఖైన్ ప్రాంతానికి మానవతా కారిడార్ ఏర్పాటు చేయాలన్న యూనస్ ప్రతిపాదన ఏప్రిల్‌లో తీవ్ర దుమారం రేపింది. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత బహుశా అన్ని రాజకీయ పార్టీలు %--% పాతవి, కొత్తవి %--% ఏకతాటిపైకి వచ్చి దీనిని తీవ్రంగా వ్యతిరేకించడం ఇదే మొదటిసారి.

# గంజాయి వివాదంలో చిక్కుకున్న సింగర్ మంగ్లీ?

కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సినీ ఇండస్ట్రీకి చెందిన వారు మొత్తం 48 మంది వరకు ఈ పార్టీకి హాజరు అయ్యారని తెలుస్తోంది. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఈ రిసార్టు పై అర్థరాత్రి రెండు గంటల తరువాత ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ నిర్ధరణ అయింది. దీంతో ఎన్‌డీపీఎస్ యాక్ట్, సౌండ్ పొల్యూషన్ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు.గంజాయి తీసుకుంటూ దామోదర్ అనే వ్యక్తి పట్టుబడినట్లుగా తెలుస్తోంది. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీని నిర్వహించడం... దీంతోపాటు గంజాయి, విదేశీ మద్యం, దొరకడంతో ఫోక్ సింగర్ మంగ్లీ, త్రిపురా రిసార్ట్ జీఎం శివరామకృష? ల పై కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా డీజేప్లే చేసినందుకు డిజేను పోలీసులు సీజ్ చేశారు.

## చదువుకునే పిల్లలందరికీ 'తల్లికి వందనం

తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేయనున్నట్లు ఆయన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. వీరి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం మొత్తం రూ. 8745 కోట్లు జమ చేయనుంది. ఒకటో తరగతిలో కొత్తగా అడ్మిషన్ పొందే చిన్నారులతో పాటు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని గుర్తు చేశారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, మెగా డీఎస్సీ ప్రకటన, దీపం-2 పథకాల అమలు దిశగా చర్యలు తీసుకున్నామని, తాజాగా 'తల్లికి వందనం' పథకం అమలుతో మరో ముఖ్యమైన హామీని నిలబెట్టుకున్నామని లోకేశ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ పథకానికి పచ్చజెండా ఊపడం సంతోషకరమని ఆయన అన్నారు.

# కృష్ణంరాజు అరెస్టు

జగన్ చానల్ డిబేట్‌లో అమరావతి ప్రాంత మహిళలను తీవ్రంగా కించపరుస్తూ దారుణ వ్యాఖ్యలు చేసిన కేసులో ఏ1, సీనియర్ జర్నలిస్టు కృష?ంరాజు ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. బుధవారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో కృష?ంరాజు ఫార్చునర్ వాహనంలో శ్రీకాకుళం నుంచి విశాఖ వైపు వస్తున్నట్టు గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఉన్నతాధికారులు విజయనగరం పోలీసులతో పాటు విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీని అప్రమత్తం చేశారు. కృష?ంరాజు ప్రయాణిస్తున్న కారు విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి దాటి విశాఖపట్నం జిల్లా భీమిలి మండల పరిధిలోని అమనాం జంక్షన్‌కు చేరుకుంది. అప్పటికే అక్కడ మాటువేసిన భీమిలి పోలీసులు ఆ వాహనాన్ని ఆపి, అందులో ఉన్న కృష?ంరాజుతోపాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని తుళ్లూరు పోలీసులకు అప్పగించారు. దీంతో కృష?ంరాజును రోడ్డుమార్గంలో బుధవారం రాత్రికి నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాక్షి టీవీ చానల్‌లో ఈ నెల 6న నిర్వహించిన డిబేట్‌లో జర్నలిస్టు కృష?ంరాజు రాజధాని అమరావతిని వేశ్యల రాజధానిగా అభివరి?ంచిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డ మహిళలు.. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తున్నారు. ఈ క్రమంలోనే తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో దళిత మహిళ కంభంపాటి శిరీష ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఇది తెలుసుకున్న కృష?ంరాజు అజ్ఞాతంలోకి వెళ్లడంతో ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. ఈ కేసులో ఏ2గా ఉన్న యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు రిమాండ్‌లో ఉన్నారు.

## అమరావతి మహిళలపై వ్యాఖ్యలు
## సాక్షి టీవీపై ఎన్‌హెచ్‌ఆర్సీ కేసు నమోదు

ఫ

**సాక్షి టీవీ చర్చలో అమరావతి మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు**
**జర్నలిస్ట్ కొమ్మినేని, కృష?ంరాజు వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్త నిరసనలు**
**సాక్షి టీవీపై ఎంపీ లావు శ్రీకృష?దేవరాయలు ఎన్‌హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు**
**ఫిర్యాదు స్వీకరించిన మానవ హక్కుల కమిషన్, సాక్షి టీవీపై కేసు నమోదు**

సాక్షి టెలివిజన్‌లో ప్రసారమైన ఒక చర్చా కార్యక్రమంలో అమరావతి మహిళలను కించపరిచేలా తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్సీ) స్పందించింది. ఈ వివాదాస్పద వ్యవహారంపై నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఎంపీ లావు శ్రీకృష?దేవరాయలు అందించిన ఫిర్యాదు ఆధారంగా, ఎన్‌హెచ్‌ఆర్సీ సాక్షి టీవీపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. అమరావతి మహిళలను 'వేశ్యలు'గా, అమరావతిని 'వేశ్యల రాజధాని'గా అభివరి?స్తూ సాక్షి టీవీ చర్చా కార్యక్రమంలో వ్యాఖ్యలు చేయడం ద్వారా రాజధానిని, అక్కడి మహిళలను తీవ్రంగా అవమానించారని ఎంపీ లావు శ్రీకృష?దేవరాయలు తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని సుమోటోగా పరిగణించి, సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను అభ్యర్థించారు. ఎంపీ చేసిన ఫిర్యాదును పరిశీలించిన అనంతరం, కమిషన్ సాక్షి టీవీపై కేసు నమోదు చేసిందని సమాచారం.

## గత పాలన గాడి తప్పింది, సరిదిద్దుతున్నాం..
## ఏడాది పాలనపై మంత్రి నాదెండ్ల మనోహర్

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, ఆర్థికంగా కుదేలైందని, అటువంటి క్లిష్ట పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో సవాళ్లను అధిగమిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

**గత పాలన వైఫల్యాలు, ఆర్థిక సవాళ్లు** మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "గత ఐదేళ్ల అరాచక పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. వాటిని తిరిగి ప్రజలకు జవాబుదారీగా మార్చడానికి కొంత సమయం పట్టింది. రాష్ట్రం ఆర్థికంగా ఎన్నడూ లేనంతగా దెబ్బతింది. దాదాపు 10 లక్షల కోట్ల రూపాయల అప్పులున్నాయి. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం, రైతుల నుంచి కొన్న ధాన్యానికి కూడా డబ్బులు జమ చేయకపోవడం వంటివి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చాయి," అని వివరించారు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పెన్షన్ల కోసం ఏటా 37 వేల కోట్ల రూపాయలు నగదు రూపంలో ఖర్చు చేయడం, ప్రతి నెలా ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించడం వంటివి తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గుంతలమయమైన రహదారులను బాగుచేయడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధిలో స్పష్టమైన మార్పు** వైసీపీ ప్రభుత్వం చేసిన ఆరోపణలను ఖండిస్తూ, "సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. దీపం గ్యాస్ పథకం కింద కోటి మందికి మొదటి విడతలో, 92.50 లక్షల మందికి రెండో విడతలో లబ్ధి చేకూర్చాం. రైతుల నుంచి రబీలో 8,300 కోట్లు, ఖరీఫ్‌లో 3,800 కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు చేశాం. గత ప్రభుత్వం కేవలం 1,650 కోట్లతోనే కొనుగోలు చేసింది. పారదర్శకంగా, టెక్నాలజీని ఉపయోగించి దళారుల ప్రమేయం లేకుండా సన్నకారు రైతులకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నాం," అని మనోహర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో పౌరసరఫరాల శాఖలో 15 వేల కోట్ల రుణాలుంటే, వైసీపీ ఐదేళ్లలో దాన్ని 41,150 కోట్లకు పెంచిందని, ఇప్పుడు తమ శాఖ బ్యాంకులనుంచి ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

**కేంద్ర సహకారం, పవన్ కళ్యాణ్ పాత్ర** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి నూటికి నూరు శాతం అండగా నిలుస్తోందని మంత్రి మనోహర్ తెలిపారు. "అమరావతి, పోలవరం విషయాల్లో కేంద్రం పూర్తి సహాయం అందిస్తోంది. ఇప్పుడు కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోంది," అని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలసీ రూపకల్పనలో, ఎన్నికల వాగ్దానాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ఆయన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**కేవలం ఒకే ఒక గంట వ్యవధిలో మెరుగైన వైద్యం కోసం రూ.1లక్షల ఎల్ వో సి మంజూరు**

**పేదలపాటి వరం ముఖ్యమంత్రి సహాయనిది రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

నూజివీడు చీఫ్ బ్యూరో ,జూన్11 నంది పత్రిక అపత్కాలంలో నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలం చాట్రాయి గ్రామానికి చెందిన పి,హారిక కుటుంబానికి రూ,1 లక్ష ,ఎల్, ఓ, సి, పత్రాన్ని

అందించిన మంత్రి కొలుసు పార్థసారథి, చాట్రాయి గ్రామానికి చెందిన పి, హారిక కుటుంబ సభ్యులు తాము అనారోగ్యంతో ఆర్థికంగా బాధ పడుతున్నామని,విజయవాడలో ఒక ప్రవేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు ఉదయం మంత్రి కొలుసు పార్థసారధి ద ృష్టికి తీసుకురాగా కేవలం 1 గంటలో బుధవారం మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,1 లక్షల రూపాయల ఎల్, వో,సి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారుఈ సందరరేగా ఎల్,ఓ,సిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు ఆపదలో ఉన్న మా కుటుంబాలను దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని,ఇలాంటి ఎమ్, ఎల్,ఎ, ను మునుపెన్నడూ చూడలేదని పది కాలాల పాటు మీరే మాకు ఎమ్, ఎల్, ఏ, గా ఉండాలని తమ ఆనందాన్ని



వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతలు తెలియజేసారు,

## పుట్టాలమ్మ (రామతీర్థం) ఆలయంలో భారీ చోరీ ..




ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 11 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థం (పుట్టాలమ్మ) క్షేత్రంలో మంగళవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. రూ 20 లక్షల విలువైన 21 కిలోల వెండి ఆభరణాలను దుండగులు చోరీ చేశారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి పుట్టపై అలంకరించిన వెండి నాగాభరణం, తొడుగులను చోరీ చేశారు. ఆలయ ఈవో సాయి జయచంద్ర రెడ్డి పిర్యాదు మేరకు రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు. క్లూస్ టీమ్ డాగ్ స్క్వాడ్ బ ృందం తనిఖీలు చేపట్టారు. ఈ విషయమై రామతీర్థం ఆలయ ఈవో జయచంద్ర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత రాత్రి గుర్తుతెలియని దుండగులు ఆలయంలో ప్రవేశించి స్వామి వారి వెండి ఆభరణాలను చోరీ చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం 5 గంటలకు ఆలయంలో పూజలు నిర్వహించేందుకు వచ్చిన పూజారులు ఈ విషయాన్ని తమ ద ృష్టికి తీసుకొని రాగా తాము వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఆలయ చరిత్రలో ఎప్పుడూ ఇంత పెద్ద చోరీ జరగలేదని ఈవో జయచంద్రారెడ్డి తెలిపారు.

## పుట్టాలమ్మ ఆలయంలో చోరీ కేసులో దొంగల కోసం గాలింపు చర్యలు: సీఐ దాది మురళీధర్ రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 11 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలోని పుట్టాలమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన చోరీ కేసులో దొంగల కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఘటనా స్థలాన్ని ఆయన సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ సుమారు 20 కేజీలు వెండి వస్తువులు చోరీ కావడం జరిగిందన్నారు. క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ బ ృందాలను కూడా రప్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆలయ ఈవో జయచంద్ర రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

## ఆదర్శ పాఠశాల, రుద్రవరంలో 6, 7, 8, 9 మరియు ఇంటర్ మొదటి సంవత్సరం మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం



రుద్రవరం ప్రతినిధి జూన్ 11 (నంది పత్రిక): రుద్రవరం ఆదర్శ పాఠశాలలో 6, 7, 8, 9 తరగతులలో, అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడానికి విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరగతుల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఈ నెల 20వ తారీఖులోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తయిన తర్వాత, దరఖాస్తు ఫారాన్ని తప్పనిసరిగా పాఠశాలలో సమర్పించాలి. ప్రవేశ పరీక్ష ఈ నెల 23న నిర్వహించబడుతుంది. ఆసక్తి ఉన్న విద్యార్థులు 6, 7, 8, 9 మరియు ఇంటర్ మిగులు సీట్ల కోసం %ష్ట్రజూం://ఖజూఎం.ఖజూఁటంం.ఱఅ% (ఏపీఎంఎస్. ఎపిసిఫ్ఎస్ఎస్ సైట్) వెబ్‌సైట్‌ను సందర్శించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బ ృందం లేదా సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ప్రిన్సిపాల్ ఫోన్ నంబర్ 9849215838 కు కాల్ చేసి కూడా సమాచారం తెలుసుకోవచ్చు.

# కూటమి ప్రభుత్వం రైతు పక్ష పాత ప్రభుత్వం





**రైతులు సుభిక్షంగా ఉండాలంటూ, రైతులందరికి ఏరువాక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నిమ్మల రామానాయుడు**

కర్నూలు నంది పత్రిక.......కూటమి ప్రభుత్వం రైతు పక్ష పాత ప్రభుత్వం అని రైతులు సుభిక్షంగా ఉండాలంటూ మంత్రి నిమ్మల రామానాయుడురైతులందరికి ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కల్లూరు మండలం తడకన పల్లె గ్రామంలో ఏరువాక కార్యక్రమం లో పాల్గొని పొలం దున్ని, మంత్రి నిమ్మల రామానాయుడు ఉల్లి విత్తనాలు చల్లారు..ఈ కార్యక్రమం లో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కలెక్టర్ రంజిత్ బాషా పాల్గొన్నారు..

**ఈ సందరరేగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ...** పవిత్రమైన దినం అయిన ఏరువాక పౌర?మి రోజున రైతులు వ్యవసాయాన్ని ప్రారంభించుకుని, పంటలు సుభిక్షంగా పండించుకోవాలని ఆకాంక్షించారు.. 2014- 2019 కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ కల్పించి, వ్యవసాయ పనిముట్ల పై 50% సబ్సిడీ ఇచ్చి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. సాయిల్ హెల్త్ కార్డ్స్ ఇప్పించి ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున రైతులకు మంచి చేసే చర్యలు చేపట్టారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా ఏరువాక కార్యక్రమంలో పాల్గొని, పొలం బాట పట్టారని, అప్పుడు వ్యవసాయం అంటే పండుగలాగా జరిగేదని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాయలసీమ లోని రైతాంగానికి , వ్యవసాయానికి ఒక ఊపు ని ఇచ్చి అన్ని విధాల సహాయం అందించి రైతే రాజు , రైతే దేశానికి వెన్నెముక లాగా ఉండే విధంగా కూటమి చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. అదేవిధంగా ఇరిగేషన్ కు ఇప్పుడు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పంట కాలువల లో, ప్రాజెక్టుల లో ఒక తట్ట మట్టిని కూడా స తీయించలేదని తెలిపారు. గత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రాజెక్టులు నిర్మించినప్పటికీ, వాటికి మెయింటెనెన్స్ పనుల కు గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. రాష్ట్రం అన్ని విధాల సుభిక్షంగా ఉండాలన్న ఆశయంతో కూటమి ప్రభుత్వం లో పనిచేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.



# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు



**కర్నూలు జిల్లాలో వివిధ శాఖల ద్వారా 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు**

**రూ.80 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం**

**పోలవరం బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం**

**జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

కల్లూరు నంది పత్రిక......అభివ ృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.బుధవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రూ.678.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, రూ. 141 లక్షల రూపాయల వ్యయంతో కర్నూలు - అనుగొండ రోడ్డు నుండి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డు, రూ. 2250.00 లక్షలు అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా వెడల్పు చేసి నిర్మించిన నన్నూరు - చిన్నటేకూరు - కె.నాగలాపురం - గూడూరు - సి. బెలగళ్ - ఎమ్మిగనూరు రోడ్ ప్రారంభం, రూ.40 లక్షల రూపాయల వ్యయంతో ఎన్ హెచ్ 40 నుండి నన్నూరు ఎస్సీ కాలనీ చర్చి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పునర్నిర్మాణం పనులకు జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత , జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా యావత్తు భారతదేశానికి ఒక సూర్తిదాయకంగా తడకనపల్లి గ్రామం నిలిచిందన్నారు. అని అటువంటి గ్రామంలో ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఒక వైపు అభివ ృద్ధి, మరోవైపు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు...జిల్లాలో అభివ ృద్ధిలో భాగంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, %ఇూాజుఔ×ఱజ, ఆర్ డబ్ల్యు ఎస్ తదితర శాఖల ద్వారా 10 నెలల కాలంలోనే 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు చేశామన్నారు.. ఇందులో కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు..పారిశ్రామిక అభివ ృద్ధిలో భాగంగా 9 వేల 718 ఎకరాలు సేకరించి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. %వీ/ూ% జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ 413.19 ఎకరాల్లో రూ.2938 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు.. అలాగే 300 ఎకరాలలో డ్రోన్ కార్పొరేషన్, 1002.36 ఎకరాలలో పీపుల్ టెక్ కంపెనీ ద్వారా సెమీ కండక్టర్, బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రూ.320 కోట్లతో జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమ ఏర్పాటు అవుతోందన్నారు.. రూ. 11 కోట్లతో టమాటో ప్రాసెసింగ్ యూనిట్ 77 ఎకరాల్లో ఎమ్మిగనూరు లో మెగా టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు రూ.428 కోట్ల రూపాయలతో నీటి సరఫరా కోసం పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు.. గ్రీన్ కో కంపెనీ ద్వారా 1680 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం కానుందన్నారు. 10 నెలల కాలంలోనే 7 వేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యం కాగా, ప 5 వేల 653 హెక్టార్లలో డ్రిప్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు.

హంద్రీ నీవా ప్రాజెక్టు కు బడ్జెట్ లో రూ.3 800 కోట్లు రూపాయలు కేటాయింపు చేశామంటే, రాయలసీమకు అందులోనూ కర్నూలు జిల్లాకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఇందుకు నిదర్శనం అన్నారు...రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ఒక జీవనాడి లాంటిదన్నారు.. అటువంటి హంద్రీనీవాకు గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు.. మోటర్లకు సంబంధించినటువంటి కరెంట్ బిల్లులు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు.. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్యాల దగ్గర నుండి చిట్ట చివరి ప్రాంతం వరకు కూడా పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయన్నారు.. అభివ ృద్ధి కార్యక్రమాలే కాకుండా సంక్షేమ కార్యక్రమాలు కూడా చేపడుతున్నామన్నారు.. ఆస్తి హక్కు కల్పించి మహిళల అభివ ృద్ధికి ఎన్టీఆర్ క ృషి చేశారని, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక సాధికారతకు నాంది పలికారన్నారు..మహిళల కోసం గతంలో దీపం పథకం గ్యాస్ కనెక్షన్లు ఇప్పించాలని, ఇపుడు దీపం 2 పథకం ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తున్నా రన్నారు...విద్య, ఉద్యోగ విషయాల్లో కూడా ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు.. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి నెల మొదటి తేదీన వివిధ రకాలైన పెన్షన్ లను రూ.4 వేలు, రూ.6 వేలు, రూ. 10 వేలు, రూ.15 వేల పెన్షన్ లను లబ్ధిదారుల గడప వద్దకే వెళ్ళి అందజేయడం జరుగుతోందన్నారు అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు.. డీఎస్సీ ద్వారా 16 వేల పోస్టులను భర్తీ చేస్తుంటే అందులో 30 శాతం పోస్టు కర్నూలు జిల్లాలోనే భర్తీ అవుతున్నాయన్నారు.. గుంతలు లేని రోడ్ల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం, సంక్షేమ కార్యక్రమాల అమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, 80 వేల కోట్ల రూపాయలతో పోలవరం బనకచర్ల నిర్మాణం చేయడం జరుగుతోందని, పోలవరం బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని మంత్రి తెలిపారు. తల్లికి వందనం కార్యక్రమం కింద ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి కూడా ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున ఈ జూన్ నెలలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి మీ అకౌంట్ ఖాతాలో జమ చేయనున్నామన్నారు.. అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు రైతు సాయం కూడా ఈ నెలలోనే ప్రారంభిస్తామన్నారు... పాణ్యం శాసనసభ్యులు, సర్పంచ్ చెప్పిన సమస్యలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు..



# తొలి ఏడాదిలోనే కర్నూలుకు రూ. 2014 కోట్లు ప్రగతి పనులు







## మంత్రి నిమ్మల రామానాయుడు

కర్నూలు నంది పత్రిక..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే కర్నూలు జిల్లాకు 2014 కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఈ మొత్తంతో 2294 పనులు చేయబోతున్నట్లు ఆయన వివరించారు. కల్లూరు మండలం తడకనపల్లెలో 678 లక్షలతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను ఆయన బుధవారం ప్రారంభించారు. 141 లక్షల రూపాయలతో కర్నూలు- అనుగొండ రోడ్డు నుండి దొడ్డి పాడు వరకు నిర్మించిన తారు రోడ్డును కూడా ఆయన ఇదే రోజు ప్రారంభించారు. తడకనపల్లి గ్రామ మహిళలు దేశానికే గర్వకారణం అని ఆయన అభినందించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ జిల్లాను పారిశ్రామికంగా అభివ ృద్ధి చేసేందుకు పలు కీలక పరిశ్రమలు తీసుకురావడం జరిగిందని నిమ్మల చెప్పారు. జిల్లాలో 563 హెక్టార్ల డ్రిప్ ను ఇప్పటికే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం ఆవిరావేం తర్వాతనే మహిళలకు పూర్తి స్వాతంత్ర్యం వచ్చినట్టు చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చి ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. మహిళల ఆరోగ్య భద్రత కోసం దీపం పథకం ప్రవేశపెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వంగా ఆయన అభివరి?ంచారు. కూటమి అధికరం లోకి వచ్చిన మొదటి నెలలోనే వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచి ఇచ్చిన సంగతి మీ అందరికీ తెలుసు అన్నారు. అదే గత అరాచక జగన్ ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టింది అన్నారు. ప్రస్తుత మెగా డీఎస్సీలో 16 వేల ఉపాధ్యాయ పోస్టులకు గాను అందులో కర్నూలు జిల్లాకు 30% పోస్టులు వస్తున్నాయన్నారు. పోలవరం బనకచర్ల పూర్తి అయితే రాయలసీమ సస్యశ్యామలమే రాయలసీమను రత్నాల సీమ గా మార్చడానికి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం క ృత నిశ్చయంతో ఉందని కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రి, జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు.పోలవరం బనకచర్ల ను 80వేల కోట్ల రూపాయలతో నిర్మించబోతున్నట్లు ఆయన విశదీకరించారు. ఈ బ ృహత్తర కార్యక్రమం పూర్తయితే రాయలసీమ సస్యశ్యామల మవుతుందని, ర తనాలసీమగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ క ృషిని, జరుగుతున్న అభివ ృద్ధిని వైకాపా ఓర్వలేకపోతుందన్నారు. జరుగుతున్న అభివ ృద్ధికి వక్ర భాష్యాలు చెబుతోంది అన్నారు. మొసలి కన్నీరు కారుస్తూ అభివ ృద్ధి పనులకు అడ్డు తగులుతోందన్నారు. వైసీపీ ఖాళీ చిల్లు కుండ ఇస్తే ఆ సవాళ్లను అధిగమించి చంద్రబాబు నాయుడు అభివ ృద్ధి సంక్షేమాన్ని సమర్థంగా ముందుకు తీసుకు వెళుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా తదితరులు పాల్గొన్నారు.




# నాగరికత ఎంతగా ముందుకు సాగినా.

### -నాగలి లేనిదే పని జరగదు.



మంత్రాలయం జూన్ 11 (నందిదినపత్రిక ప్రతినిధి) రైతు లేనిదే పూట గడవదు. ఏరు అంటే ఎద్దులను కట్టి దుక్కి దున్నుటకు సిద్దపరచిన నాగలి.%--%ఏరువాక' అంటే దుక్కి దున్నుట ప్రారంభం. అంటే వ్యవసాయ ప్రారంభం. పొలంలో పంట పండి చేతికి వస్తేనే కదా మన కష్టాలు తీరేది. ఎందుకంటే మనది వ్యవసాయ ప్రధానదేశం. అందుకే మన దేశంలో వ్యవసాయాన్ని ఓపవిత్ర కార్యంలా, తపస్సులా చేస్తారు. ఇక్కడి రైతాంగం. దేశాన్ని సస్యశ్యామలం చేసి, మానవాళి ఆకలి తీర్చే చల్లని తల్లి, భూమాత. అట్టి తల్లి గుండెలపై నాగలిగ్రుచ్చి, దుక్కిదున్నడం రైతన్నకి బాధాకరమైన విషయమే అయినా, బ్రతకాలంటే దుక్కి దున్నక తప్పదు కదా! అందుకని వ్యవసాయ ప్రారంభానికి ముందు, భూపూజ చేసి, ఆతల్లి ఆశీస్సులం దుకునేందుకు చేసే పండగే ఈ ఏరువాక పున్నమి పండుగ. తొలిసారిగా భూక్షేత్రంలో నాగలిని కదల్చడానికి ముందు భూమి పూజ చేయాలని. ఎలీలీగ్వేదం వివరిస్తుంది. ఆభూ పూజ కూడా, జ్యేష్ట పౌర?మినాడు జరపాలని శాస్త్రనిర?యం. అందుకే జ్యేష్ట పౌర?మిని ఏరువాక పున్నమి పర్వదినంగా రైతాంగం జరుపు కుంటారు. నిజానికీ పండుగ రైతన్నల పండుగే అయినా, అందరి ఆకలి తీర్చే పండుగ కనుక ఏరువాక పున్నమి. అందరికీ పండుగే. ఏవిధంగానైతే వ ృక్షం పెరిగి పెద్దదై పుష్పించి ఫలించి చక్కటి )పుష్పాలతో సువాసనలతో దేశమంతా తాను వున్నాను అంటూ తన అస్తిత్వాన్ని వ్యాపింపజేస్తుందో ఆవిధంగా పుణ్యకర్మలు చేయడం ద్వారా మన పేరు కీర్తిప్రతిష'లు కూడా దూర తీరాలకు వ్యాపిస్తాయి. అందరూ మనలను జ్ఞాపకం వుండేలా. వ్యవహరించాలి. ఈవ ృక్షాలు మనకు ఏదైతే బోధ చేస్తున్నాయో ఆ మార్గాన్ని అనుసరిద్దాం. వ ృక్షాలు పుష్పిస్తాయి, ఫలిస్తాయి. కానీ అవి ఏవీ కూడా వాటి పండ్లని అవి తినవు కదా! ఆవులు పాలు ఇస్తాయి, కానీ అవి త్రాగవు కదా! ఆవిధంగానే మనిషి కూడా తన దేహాన్ని ఇతరులకోసంవినియోగించాలిఇది ఏరువాక పున్నమి మనకు చేసే బోధ. చెట్లను నాటుదాం. కనీసం ఒక మొక్కనైనా సంరక్షిద్దాం. ఈపండుగను అందరం పాటిద్దాం. అందరమూ కలిసి నవ్య ప్రపంచాన్ని నిర్మిద్దాం.

# కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన జిల్లా ఎస్పీ



కర్నూలు నంది పత్రిక.. కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు ని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కర్నూలు ప్రభుత్వ అతిథిగ ృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా బుధవారం ఇంచార్జ్ మంత్రి కి ఎస్పీ పూల మొక్కను అందజేశారు.

# అక్షరాలు దిద్దించిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్



### నాగ మల్లేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసానికి విశేష స్పందన.

శిరివెళ్ల (నంది పత్రిక) : సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ వీరభద్ర చెన్నకేశవ శివాలయంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా బుదవారం నాడు నిర్వహించారు. వేద పండితులు అర్చకులు గ్రామ పెద్దలు స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రామీణ సిబ్బంది మహిళా పోలీసులు తదితరుల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి చిన్నారులు సుమారు 60 మంది హాజరయ్యారు. అభం శు భం తెలియని అక్షరాలు నేర్పించుకోవాలన్న సదుద్దేశంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తమ చిన్నారులను సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి తీసుకొని వచ్చి ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ ధర్మంతగ్గి నైతిక విలువలు అంతరించిపోతూ ఆధ్యాత్మికతను మరిచిపోతున్న నేటి సమాజంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మండల ధర్మ ప్రచారక్ అన్నెం నాగమల్లేశ్వర రెడ్డి నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తమ చిన్నారులు విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రయోజకులు కావాలని దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని జీవితాంతం మంచి తెలివితేటలతో జ్ఞానోదయంతో ఉత్తమ పౌరులుగా వర్ధిల్లాలని అర్చకులు ప్రసాద శర్మ ఆశీర్వదించారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి చిన్నారులకు పలకలు బలపాలు ఇతర విద్యా సామాగ్రి అందించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుపుతూనప్పటికీ దేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో చదువుల తల్లి సరస్వతీ దేవికి విశేష పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిష్ గోపాల్, రామసుబ్బారెడ్డి, రమణ, సుబ్బరాయుడు స్వామి, అన్నెం సుధాకర్ రెడ్డి, అన్నెం నాగేశ్వర్ రెడ్డి, పూజారి ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య.



పాములపాడజున్11 (నంది పత్రిక):-పాములపాడు మండలంలోని, క ృషా?రావు పేట గ్రామం నుండి తుమ్మలూరు గ్రామం వరకు వేసే తారురోడ్డు నిర్మాణానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ తుమ్మలూరు గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామంలోకి 34.5 లక్షల నాబార్డ్ నిధులతో తారురోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి లకు శాలువాలు కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.ప్రసాద్ రావు, ఎంపీటీసీ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్- ఏపిఓ బి.అలివేలు మంగమ్మ, పంచాయతీరాజ్ శాఖ ఏఈ- బి.వి. ఎన్.రాఘవేంద్ర ప్రసాద్, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు మద్దూరు తిమ్మారెడ్డి, గండగారి.వెంకటేశ్వరరెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, ఎర్ర గూడూరు హరినాథ్ రెడ్డి, శివ శంకర్ స్వామి, నాగార్జున రెడ్డి, పాములపాడు గోవిందు, బానకచర్ల బండ్లమూరి.చంద్రశేఖర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, పోలీస్ సిబ్బంది,మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# అధికారులు సమస్యలను పరిష్కరించాలి - సిపిఎం.



బేతంచెర్ల జూన్ 11 ( నందిపత్రిక ) బేతంచెర్ల పట్టణంలోని 15వ వార్డు నందు అల్లా బకాసు దర్గా, డ్రైవర్స్ కాలనీలలో సిసి రోడ్లు అధ్వానంగా మారాయని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు బుధవారం అన్నారు. సిపిఎం పార్టీగా 15 వార్డులోని సమస్యలను కాలనీవాసుల సిపిఎం పార్టీ బ ృందం పర్యటించింది. కాలనీ వాసులు పలు సమస్యలను సిపిఎం పట్టణ కార్యదర్శి వైబి. వెంకటేశ్వరుకు తెలిపారు.ఈ సందరరేగా కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా, కాలనీలో సమస్యలు అలాగే ఉన్నాయని, వాటిని పరిష్కరించడానికి ఎన్నికల సమయంలో హామీలు ఇస్తారు తప్ప, అధికారం వచ్చిన తర్వాత ఆ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు.కాలనీలో మట్టి రోడ్డు వేసిన వర్షాకాలంలో నీరు చేరినప్పుడు, మోటార్ వెహికల్స్, వ ృద్ధులు, చిన్నపిల్లలు తిరగడానికి కూడా ఇబ్బందికరంగా మారాయని వాటిని సమస్యలు పరిష్కరించాలని కోరారు. నీటి సమస్య 15వ వార్డులో తీవ్రంగా ఉందని, నీటి సమస్య పరిష్కరించాలని, అదేవిధంగా సిసి రోడ్ల సమస్యలు కూడా పరిష్కరించాలని వారు కోరారు.కాలనీలో ఖాళీ స్థలాలలో చెత్త చెదారంతో, పిచ్చి మొక్కలు పెరిగి పోతున్నాయన్నారు. చుట్టుపక్కల ఉన్న ఇళ్లల్లోకి పాములు వస్తున్నాయని, ఖాళీ స్థలం లో ఉన్న చెట్లు పెరిగిపోతున్న ఖాళీ స్థలం యాజమాన్యం పట్టించుకోవడంలేదని వాటి సమస్య పరిష్కరించాలని వారు కోరారు. 15వ వార్డు సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సంజీవ నాయుడు, రాజు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్ లు 15వ వార్డు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య ను పరామర్శించిన టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం , జూన్ 11, న్యూస్ :- వైసీపీ నాయకులు దాడిలో గాయపడిన టీడీపీ నేత ,మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య ను మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి , బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి విష?వర్ధన్ రెడ్డి తో కలిసి బుధవారం వారి స్వగ ృహంలో పరామర్శించారు. దాడి జరిగిన ఘటన పై అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని , తెలుగు దేశం పార్టీ మా కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు పల్లెపాడు రామిరెడ్డి , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



### రాష్టాన్ని అభివ ృద్ధి వైపు నడిపిస్తున్న ఘనత

# చంద్రబాబుదే..!

### - డార్మెంటరీ అదనపు గదుల కోసం శంకుస్థాపన

### - భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిత్త





జూపాడుబంగ్లా జూన్ 11 (నంది పత్రిక) గతంలో జరిగిన విధ్వంసాన్ని పూడ్చుకుంటూ మళ్లీ రాష్ట్రాన్ని అభివ ృద్ధి వైపు నడిపిస్తున్న ఘనత చంద్రబాబు ఎన్డీఏ కూటమి ప్రభుత్వాని దేనన్నారు. బుధవారం మండల కేంద్రమైన జూపాడు బంగ్లా లోని స్థానిక కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాల డార్మెంటరీ అదనపు 6 గదుల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గిత్త జయసూర్య భూమి పూజ నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కు ప్రభుత్వ శాఖల అధికారులు మరియు టిడిపి నాయకులు భాజా భజంత్రీలతో స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామ పంచాయతీల వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశాడన్నారు. డార్మెంటరీ అదనపు ఆరు గదుల నిర్మాణం కోసం రెండు కోట్ల 55 లక్షల రూపాయలతో పలు అభివ ృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. కస్తూరిబా గాంధీ కళాశాలకు సంబంధించి కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసి నిధులు మంజూరు చేసేందుకు క ృషి చేస్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం అన్ని విధాల అభివ ృద్ధి చెందేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క ృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపిక ృష?, పంచాయతీరాజ్ ఏఈ బషీర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్రబాబు, హౌసింగ్ ఏఈ జ్యోతి, డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, ఏపీఓ రేష్మ, ఏపిఎం అంబమ్మ, ఎంఈఓ చిన్న మద్దిలేటి, రాముడు,రాష్ట్ర యాదవ కార్పొరేషణ్ డైరెక్టర్ వెంకటేశ్వర్ల యాదవ్, మండల నాయకులు మోహన్ రెడ్డి, రమణారెడ్డి, రవికుమార్ యాదవ్, రవికాంత్, మండలటిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటించాలి



కొత్తపల్లి - నంది పత్రిక : రైతులు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించి పంటసాగు చేసుకోవాలని కెవికె శాస్త్రవేత్త రమణయ్య సూచించారు. వికసిత క ృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలంలోని,దుద్యాల గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. పంటల దిగుబడి కోసం రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. రసాయనిక ఎరువుల కన్నా సేంద్రియ ఎరువులు ఉపయోగించడం వలన నేల ఆరోగ్యాన్ని కాపాడిన వారు అవుతారన్నారు. పంట అవశేషాలు కాల్చి వేయకుండా కుళ్లించి వేయడం వల్ల భూమిలో సె%శీ%ద్రియ కర్బనం పెరుగుతుంది. విత్తన శుద్ధితో తెగుళ్లను నివారించవచ్చన్నారు. విత్తనాలను శుద్ధి చేయకుంటే పంట ఎదుగుదల, దిగుబడి తగ్గి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి చందన,ఉప సర్పంచ్ మన్సూర్ బాషా,వ్యవసాయ విస్తరణ అధికారి నాగశ్రీ,వ్యవసాయ సహాయకులు శేషు, వ్యవసాయ సిబ్బంది,గ్రామ పెద్దలు మల్లారెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో టిడిపి విజయోత్సవ ర్యాలీ

### మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యం లో భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ బహిరంగ సభ

బనగానపల్లె జూన్ 11 నంది ప్రతిక రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బనగానపల్లె పట్టణంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యం లో భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ముందుగా మంత్రి ఇంటి నుండి ప్రారంభమై పెట్రోల్ బంకు కూడలి వరకు కొనసాగింది అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన ప్రజలను అభిమానులను కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పై పలు అవినీతి ఆరోపణలు చేశారు గతంలో క్లాత్ మర్చెంటుకు నకిలీ పట్టా ఇప్పించి కోట్ల రూపాయలు దండుకున్నాడని, గతంలో ఉన్న ఎంపీడీవోను అవినీతి పనులకు ఉపయోగించుకొని జైలుకు వెళ్లేలా చేశాడని, ప్రతి కార్యక్రమంలో రామిరెడ్డి సిగ్గు శరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్నారని, ప్రభుత్వ ఆసుపత్రి గోడల నిర్మాణం జరిగింది తప్ప సరైన వసతులు లేవని అన్నారు. మహిళకు అవమానం జరిగిన ప్రాంతాలు బాగుపడ్డట్టు చరిత్రలో లేదు మహిళలను అవమానించిన వారు బాగుపడ్డట్టు చరిత్రలో లేదని రామాయణ మహాభారతాలే ఇందుకు నిదర్శనమని బీసీ అన్నారు. 2024 ఎన్నికలకు ముందు బనగానపల్లె పట్టణంలోని మార్కెట్ యార్డ్ దగ్గర మహిళపై దాడి చేసి అవమానించారని ఒక మహిళ అని చూడకుండా బనగానపల్లె పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి పై దాడి చేయడం జరిగిందని వారు ఆనాడే రాజకీయంగా పతనం అయ్యారని ప్రజలు చర్చించుకోవడం జరిగిందని మంత్రి బీసీ గుర్తు చేశారు. బనగానపల్లె లో ఎవరు చేయలేని అభివృద్ధి చేసి చూపిస్తానన్న కాటసాని రామిరెడ్డి కి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సవాల్ చేశారు. కోట్ల రూపాయలు సొంత నిధులు ఖర్చు పెట్టైనా సరే బనగానపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బహిరంగ సభలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పివి కుమార్ రెడ్డి, టంగుటూరు బాణం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, టిడిపి యువ నాయకులు సంకేశ్వర్ రెడ్డి నారాయణరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సంగు శ్రీనివాస్ రెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డి, అత్తర్ అన్ను, పాతపాడు మహేశ్వర్ రెడ్డి, యాగంటి పల్లె దస్తగిరి, పసుపుల షేక్షావలి, బండి మౌలిశ్వర్ రెడ్డి, కటిక వానికుంట బాలరాజు, రాయలసీమ సలాం, టిక్ టాక్ కాలాం, బుర్రానుద్దీన్, నందివర్గం ఉమామహేశ్వరరావు, జోలాపురం



మదనమోహన్ రెడ్డి, క్రిష?గిరి రంగస్వామి, మీరాపురం భాస్కర్ రెడ్డి, బోయ వెంగన్న సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎస్సై దుగ్గిరెడ్డి, పంచాయతీరాజ్ డి నాగ శ్రీనివాసులు ఆర్డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్, సాయి క ృష?, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



మంత్రాలయం, న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ఏరువాక పౌర?మి వేడుకలు బుధవారం రైతులు, గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఏరువాక పౌర?మి సందర్భంగా, గ్రామంలో కొలువు తీరిన మంచాలమ్మ, సుంకలమ్మ, మారెమ్మ తదితర దేవతా మూర్తులకు ఆలయాల పూజారులు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. గ్రామస్తులు ఉదయం నుంచి పిండి వంటలు చేసి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రైతులు వ ృషభాలను తుంగభద్ర నది లో స్నానాలు చేయించి వివిధ రకాల రంగుల ను వేసి సుందరంగా అలంకరించారు.

**వ ృషభాల పరుగు పందెం..** ఏరువాక పౌర?మి సందర్భంగా సాయంత్రం గ్రామ చావిడిలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య , టీడీపీ మండలాధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి , పూజారి వ్యాసరాజ్ స్వామి , ఆధ్వర్యంలో వ ృషభాల పరుగు పందెం కార్యక్రమం నిర్వహించారు. ఈ పరుగు పందెంలో రాఘవేంద్రస్వామి మఠానికి చెందిన వ ృషభాలు గెలుపొందాయి. ఎద్దుల పరుగు పందెంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అలాగే ఏరువాక పండగ సంబరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం ఎస్ఐ శివాంజుల్ అధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మండలంలోని మాలపల్లి, పి తాండ, సుంకేశ్వరి, చెట్నీ పల్లి, వగరూరు, తిమ్మాపురం, సూగురు తదితరులు గ్రామాలలో రైతులు, గ్రామస్తులు ఏరువాక పౌర?మి వేడుకలు ఘనంగా జరుపుకుని సంబరాలు జరుపుకొని , వ ృషబాల పరుగు పందెం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,టీడీపీ , వైకాపా నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు.



# వైభవంగా యాగంటిపల్లె శ్రీ పెద్దమ్మతల్లి దేవర మహోత్సవం





### 40 ఏళ్ల తర్వాత పెద్దమ్మ దేవర బంధు,మిత్రులతో కిటకిటలాడిన యాగంటిపల్లె అమ్మవారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు కాటసాని సోదరులు సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు

బనగానపల్లె జూన్ 11 నంది ప్రతిక బనగానపల్లె మండలం యాగంటిపల్లె గ్రామంలో 40 ఏళ్ల అనంతరం మంగళ,బుధవారాల్లో నిర్వహించిన శ్రీ పెద్దమ్మతల్లి జాతర అత్యంత వైభవంగా జరిగింది. గ్రామం నడిబొడ్డున బొడ్డురాయి వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక మండపంలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని కూర్చోబెట్టి సంప్రదాయం ప్రకారం బలిక్రతువు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కులాలకతీతంగా అన్ని కుటుంబాల వారు మేళతాళాలతో గండాదీపం, బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని,మొక్కుబడులు చెల్లించి శ్రీ పెద్దమ్మ తల్లి క ృపకు పాత్రులు అయ్యారు. మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి, బండి మద్దిలేటి రెడ్డి మాజీ శాసనసభ్యులకు ఘనంగా స్వాగతం పలికారు జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బనగానపల్లె సిఐ లు ప్రవీణ్ కుమార్, మంజునాథరెడ్డి ల ఆధ్వర్యంలో బనగానపల్లె నందివర్గం, అవుకు ఎస్సైలు దుగ్గిరెడ్డి , వెంకటసుబ్బయ్య, రాజశేఖర్ రెడ్డి పోలీసు సిబ్బంది యాగంటిపల్లిలో భారీ బందోబస్తు నిర్వహించారు. పెద్దమ్మతల్లి మండపం వద్ద, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పోలీసులు తీసుకున్న జాగ్రత్తల వల్ల జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది.

# వెలుగోడులో 3.85 కోట్ల అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన







### ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

నంది ప్రతిక వెలుగోడు: శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి బుధవారం నాడు వెలుగోడు మండలంలో రెండు ముఖ్యమైన అభివ ృద్ధి పనులకు భూమిపూజ చేసి, నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. వెలుగోడు %--% వేల్పనూరు రహదారిపై వాగుపై బ్రిడ్జి నిర్మాణం రూ. 1.90 కోట్ల వ్యయంతో, మంచినీళ్ల వాగుపై బ్రిడ్జి నిర్మించేందుకు శంకుస్థాపన జరిగింది. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే, రాకపోకలలో నిలకడగా ఎదురయ్యే ఇబ్బందులు తొలగి, ప్రజలకు అన్ని కాలాల్లోనూ రవాణా సౌలభ్యం లభించనుంది. రేగడగూడూరు %--% కొర్రపోలూరు మార్గంలో కొత్త రహదారి నిర్మాణం ఇంకొక ముఖ్యమైన అభివ ృద్ధి కార్యక్రమంగా, రూ. 1.95 కోట్ల నిధులతో రేగడగూడూరు %--% కొర్రపోలూరు గ్రామాల మధ్య నూతన రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. ఇది ప్రాంతీయ రవాణా వేగాన్ని పెంచి, ప్రజల అనుసంధానాన్ని మెరుగుపరచనుంది."ప్రజల శ్రేయస్సే నా లక్ష్యం. మౌలిక సదుపాయాల అభివ ృద్ధికి ఎల్లప్పుడూ క ృషి చేస్తా" అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో అన్నారపు శేషిరెడ్డి, మండల అధ్యక్షుడు అబ్దుల్ కలాం, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాసులు, టౌన్ ప్రెసిడెంట్ మోమిన్ రసూల్, డా. జాకీర్ హుస్సేన్, ఖలీల్ ఖాన్, హిదయత్, రఘు స్వామి రెడ్డి, ఎల్లాల క ృష?డు, వీరభద్రుడు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వెలుగోడు మండలం బోయిరేవుల గ్రామంలో ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ కమిటీల ఏర్పాటు..



నంది ప్రతిక వెలుగోడు: పద్మశ్రీ మందక ృష? మాదిగ ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఇంచార్జి మున్నంగి నాగరాజు మాదిగ సలహా ప్రకారం, జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ మాదిగ ఆలోచనల ఆధారంగా మరియు ఎంఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు వాదం నాగశేషులు మాదిగ సహకారంతో, జూన్ 10వ తేదీన వెలుగోడు మండలంలోని బోయిరేవుల గ్రామంలోఎమ్మార్పీఎస్ %ఽ% ఎంఎస్ పి గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ %ఽ% ఎం ఎస్ పి ఇంచార్జి జిల్లా అధికార ప్రతినిధి భాషా పోగుల దరగయ్య మాదిగ అధ్యక్షత వహించగా, వెలుగోడు మండల కో ఇంచార్జిలు బి.ఆరోగ్యం, టి.వెంకటేశ్వర్లు, జి.నవీన్, వి.వెంకటరమణ ఆధ్వర్యం వహించారు. ఎంఎస్ పి గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎస్. ఎర్రయ్ గ్రామ అధ్యక్షుడు వి. శ్రీరాములు ఇతర నాయకత్వాన్ని గ్రామస్థులు ఐక్యమత్యంతో ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ గ్రామ అధ్యక్షుడు వి. వెంకటరమణ ఉపాధ్యక్షుడు ఎస్. కార్తీక్ ప్రధాన కార్యదర్శి విక్రమ్ మిగతా బాధ్యతలను గ్రామస్థుల సలహాలతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సాకర్షణగా పాల్గొన్నారు. గ్రామ అభివ ృద్ధి, సామాజిక న్యాయం కోసం ఈ కమిటీలు కార్యక్రమాలు చేపడతాయని నిర్వాహకులు తెలిపారు.

### తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు నంది ప్రతిక...... నగరపాలక సంస్థలో పనిచేసే నాన్-పబ్లిక్ హెల్త్ వర్కర్లు వేతనాల పెంపు విషయమై, విధులను బహిష్కరించి సమ్మెలోకి వెళ్ళిన నేపథ్యంలో, నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాగునీటి సరఫరా విభాగం సిబ్బంది ఈ నెల 10వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్ళారని, అయినప్పటికీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అయితే పైప్‌లైన్ జంక్షన్ల వద్ద వాల్ తిప్పితే ఏయే ప్రాంతానికి నీళ్ళు వెళ్తాయో అనేది ప్రత్యామ్నాయ సిబ్బందికి సరైన అవగాహన లేక కాస్తా ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. సాధ్యమైనంత మెరుగ్గా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు నగరపాలకకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు ఓపి విభాగాల ఆకస్మిక తనిఖీ

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,



కర్నూలు నంది ప్రతిక... కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పలు ఓపి విభాగాలైన మెడికల్, డెంటల్, ఈఎన్టీ, జనరల్ సర్జరీ, మరియు ఎమర్జెన్సీ విభాగాలకు సర్ప్రైజ్ విజిట్ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు రిజిస్టర్ మరియు ఈ హాస్పిటల్ మాడ్యూల్ డేటా ఎంట్రీ, వైద్యులు సమయపాలన పై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రి వైద్యులు సమయపాలన పాటించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ఓపిలకు వచ్చే పేషెంట్లు రిజిస్టర్ ను పరిశీలించి ఈ హాస్పిటల్ లో పేషెంట్లు సంబంధించిన మాడ్యూల్ ఎంట్రీ అయ్యేటట్లు చూసుకొని ఏది మిస్ కాకుండా పక్కన్బందీగా అమలు అయ్యేటట్టు చూసుకోవాలని %ూణ% లకు ఆదేశించారు. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ విభాగానికి సర్ప్రైజ్ విజిట్ చేసి ఈ హాస్పిటల్ మాడ్యూల్ లో ఒపి మరియు ఐపి ఎంట్రీ అయ్యేటట్లు చూసుకోవాలి అని అన్నారు. అనంతరం క్యాజువాలిటీకి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలోనీ అన్ని విభాగాలలో ఈ హాస్పిటల్ ఓపి మరియు ఐ పి కి సంబంధించిన ఈ మద్యూల్ ఎంట్రీస్ కంపల్సరీ అయ్యేటట్టు చూసుకోవాలి అని హెచ్వోడీలకు ఆదేశించారు.

ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, డా.వెంకటేశ్వరరావు, జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి, డా.రాజశేఖర్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంగమేశ్వరుడిని చుట్టేస్తున్న కృష్ణా జలాలు





కొత్తపల్లి- నంది ప్రతిక : మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సప్తనది సంగమేశ్వరాలయాన్ని క ృషా?జలాలు చుట్టేస్తున్నాయి. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 885 అడుగులు కాగా బుధవారం నాటికి 835.80 అడుగులకు చేరుకుంది. దీంతో సందర్శకులు, భక్తుల తాకిడి ఆలయానికి ఎక్కువైంది. సప్తనదుల సంగమ ప్రాంతంలో క ృషా?జలాలు ఆలయం చుట్టూ చేరుతుండడంతో ఒకవైపు పచ్చదనం, మరోవైపు చుట్టూ నీరు అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నాయి. మరికొద్దిరోజుల్లో సంగమేశ్వరాలయం జలాధివాసం కానుండడం, వేసవి సెలవులు ముగియడంతో భక్తులు స్వామివారిని దర్శించుకొనేందుకు అధిక సంఖ్యలో కదిలి వస్తున్నారు.

# కృష్ణమ్మ ఒడిలో యోగా సవ్వడి







- చిరుజల్లుల నడుమ యోగాతో తడిసి ముద్దయిన నదీ తీరం
- వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు
- మెగా ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన యోగా ప్రియులు
- జిల్లా కలెక్టర్ లక్ష్మీశపై వెల్లువెత్తిన ప్రశంసలు
- లివినూత్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ఎన్‌టీఆర్ జిల్లా ముందుంటోందది

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 11 నంది పత్రిక బుధవారం తొలి జాము నుంచి చిరు జల్లుల సవ్వడి చేస్తూ క ృష? తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద క ృష?మ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేత ృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ లైఫ్ బోట్లు వంటి 201 వాటర్ క్రాఫ్టులతో పాటు నదీ తీర ప్రాంతంలో ఏర్పాటుచేసిన పచ్చని తివాచీలపై 2000 మంది యోగాసనాలు ఆచరించడంతో క ృష?మ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిరే?త షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్నంగా పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు. కలెక్టర్ అపూర్వ లీడర్‌షిప్ ఫలితం ఈ ప్రపంచ రికార్డు: న్యాయనిరే?త షరీఫ్ హానిఫ్ ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేత ృత్వం, ఆయన బ ృందం అపూర్వ క ృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిరే?త షరీఫ్ హానిఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి క ృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర క ృష? నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నొవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్క ృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరపున హ ృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు షరీఫ్ హానిఫ్ తెలిపారు. విజయవాడ ప్రజలు చైతన్యవంతులు: ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ నగర ప్రజలు ఎంతో చైతన్యవంతులని.. అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ, ప్రజల సమష్టి క ృషితో రికార్డు సొంతమైందని.. బెరం పార్కు, పున్నమి ఘాట్ వద్ద నదీతీరం గతంలోనూ వివిధ ప్రపంచ రికార్డులకు వేదికగా నిలిచిందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా 5000 డ్రోన్లతో మెగా డ్రోన్ షోతో ప్రపంచ రికార్డులు సాధించినట్లు తెలిపారు. గౌరవ ప్రధాని సమక్షంలో ఈ నెల 21న విశాఖలోనూ అయిదు లక్షల మందితో యోగాసనాలు ఆచరించి ప్రపంచ రికార్డు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. యోగా ప్రతిఒక్కరి జీవితాల్లో యోగా భాగం కావాలని ఎంపీ పిలుపునిచ్చారు. ఐక్యతకు, సమష్టి క ృషికి ప్రతీక ప్రపంచ రికార్డు: రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఆహ్లాదకర వాతావరణంలో ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన మెగా యోగా ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.. యోగాంధ్ర-2025లో ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా దాదాపు రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటున్నారన్నారు. యోగాచరణను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా జీవితాంతం యోగాను అనుసరించడం వల్ల ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామన్నారు. ఆంధ్రాను యోగాంధ్రగా మార్చడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అజయ్ జైన్ పిలుపునిచ్చారు. యోగాంధ్రలో అగ్రస్థానంలో ఎన్‌టీఆర్ జిల్లా: జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా యోగాంధ్రలో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లా వివిధ వర్గాల ప్రజలకు యోగాపై అవగాహన కల్పించి, చైతన్యవంతులు చేయడంలో ఎన్‌టీఆర్ జిల్లా అగ్రస్థానంలో నిలుస్తోందని, ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకుంటోందని జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా అన్నారు. వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా థీమ్‌ను ఎంపిక చేసుకొని క ృష? తీరంలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమం ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వపడుతున్నట్లు, ఇందుకు కారణమైన జిల్లా యంత్రాంగాన్ని, పాల్గొన్న ఔత్సాహికులకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మే 21 నుంచి నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణలో ముందున్న జిల్లా ఇప్పుడు సాధించిన ప్రపంచ రికార్డు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిత్యం వివిధ వర్గాల ప్రజలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యోగాసనాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని.. టీమ్ ఎన్‌టీఆర్ స్ఫూర్తితో ప్రపంచ రికార్డు సాధించడం సంతోషాన్నిచ్చిందని, ఈ ప్రపంచ రికార్డు జిల్లా అధికారులు, యోగా ఔత్సాహికులు ప్రతిఒక్కరికీ దక్కినట్లు తాను భావిస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో యోగాలో జిల్లాలో అగ్రగామిగా నిలపడంలో లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు. రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నా ఔత్సాహికులు పెద్దఎత్తున తరలిరావడం ఆనందం కలిగిస్తోందన్నారు. క ృష?మ్మ ఒడిలో దుర్గమ్మ పాదాల చెంత భారతీయ సంస్క ృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన యోగాసనాలకు పట్టం కట్టడం జీవితంలో మరచిపోలేని సంఘటనగా భావిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, జిల్లా అధికారులు డా. ఎం.సుహాసిని, ఎ.శిల్ప, జి.జ్యోతి, డా. జె.సుమన్, పి.లావణ్య కుమారి, ఏఎన్‌వీ నాంచారరావు, ఎ.రాము, వి.పెద్దిబాబు, తహసీల్దార్లు ఇంతియాజ్ పాషా, రోహిణి దేవి, సుగుణ కుమారి, సూర్యారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఈషా ఫౌండేషన్, ఏపీటీడీసీ, అమరావతి యోగా అండ్ ఏరోబిక్ అసోసియేషన్, టూరిజం తదితర విభాగాలు ఏర్పాట్లను సమన్వయ పరిచాయి.



## ఆటోనగర్ ను పరిశుభ్రంగా ఉంచండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 11 నంది పత్రిక ఆటోనగర్ లోని వాహనాలు మరమ్మత్తులు చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య దుకాణదారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఆటోనగర్ లోని వాహనాలు మరమ్మత్తులు నిర్వహించే ప్రాంతాలను నగరపాలక సంస్థ, ఇలా అధికారులతో కమిషనర్ పరిశీలించారు. పలు చోట్ల ఎక్కడపడితే టైర్లు, వాహనాల విడి భాగాలు పడేసి అపరిశుభ్రంగా ఉండడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన ప్రాంతం అయిన ఆటో నగర్ అపరిశుభ్రంగా ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేసినా, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లోని దుకాణదారులకు అపరాధ రుసుము విధించాలని అధికారులను ఆదేశించారు. చెత్త కాల్చడం వంటివి చేయకుండా చూడాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. స్థానికులు, దుకాణదారుల కోరిక మేరకు డ్రైనేజీ కాలువలు నిర్మాణం, రోడ్ల ఏర్పాటుకు పరిశీలన చేస్తామని అన్నారు. కమిషనర్ వెంట ఇలా కమిషనర్ రాంబాబు, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజీ, డి.ఈ.లు రమణ,శిల్ప తదితరులు ఉన్నారు.




## ఎపిరైతు సంఘం ఆధ్వర్యంలో ఎరువాక సంబరాలు.



బేతంచెర్ల జూన్ 11 ( నందిపత్రిక ) ఎరువాక పండుగను పురస్కరించుకొని నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామం నందు ఎపి రైతుసంఘం మండల కార్యదర్శి పి. రామమోహన్ అధ్యక్షతన అంబాపురం గ్రామ రైతులను కలుపుకొని ఎరువాక పండుగను జరుపు కున్నారు. రైతులు తమ ఎద్దులను అలంకరించుకొని పొలంలో గుంటుకలతో పొలం సాగు చేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు మండల గౌరవ అధ్యక్షులు ఎన్ కిష్టన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వర్షాలు నిండుగా పడాలి, అన్న దాతల కష్టాలు తీరాలని, అన్నదాత వ్రేల్లు మట్టి లోకి వెళితేనే, మన చేతి వ్రేళ్లు మన నోటిలోకి వెళ్తాయి. అదే విధంగా విస్తరమైన వర్షాలతో నదులు అన్నియు నిండి పంట భూములు సిరుల పంటలు పండాలని, అన్న దాతల ఇంట సిరులు పండాలని అన్నారు. ఎరువాక పాటలు పాడుతూ కార్యక్రమం నిర్వహించారు. ఎపి. రైతుసంఘం ఎరువాక పౌర?మి సందర్భంగా రైతులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లెం వెంకట రాముడు, చాకలి సుబ్బారాయుడు, పి.ఎల్ల క ృష?,శివ గంగన్న, అనీల్, వెంకట సుభాస్, ఎల్ల కేశవులు, తిరుమలేష్, భాస్కర్, సురేష్,సుంకన్న, తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులు నియంత్రణ ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఈఓ కి వినతి పత్రం



ములుగు జిల్లా బ్యూరో( నంది పత్రిక) జూన్ 11: ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో విద్యారంగానికి సంబంధించిన మౌలిక వస్తువులు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, తదితర విద్యార్థులకు కావలసిన వస్తువులన్నీ పాఠశాల లోనే అమ్ముతూ విద్యా వ్యాపారం చేస్తున్న అదేవిధంగా ప్రభుత్వం నిర్వహించిన నిబంధనలు ఫీజుల చట్టాలను తదితర ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న విచ్చలవిడిగా ఫీజుల దోపిడి చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై సర్వేలు చేసి ఆయా పాఠశాలలపై తగు చర్యలు తీసుకోగలరని ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఏఐఎస్ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది ఈ సందరరేగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ మాట్లాడుతూ విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థలు చెలరేగుతున్నాయని ఫీజుల దోపిడీ అరికట్టాలని ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో మౌలిక వసతులు ఉండాలని వారు కోరారు అదేవిధంగా విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు డిఈఓ ను కోరారు లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నారా దిలీప్, అనుముల రాజకుమార్, వేణు, నవీన్, రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు

## జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి




ప్రొద్దుటూరు నంది పత్రిక ప్రతినిధి జూన్ 11 కడప అర్బన్:: జిల్లా వ్యాప్తంగా ప్రవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల విద్యా దోపిడీ విద్యా మాఫియా అక్షరాలపై లక్షల వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలనీ అఖిల భారత విద్యార్థి సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ సందరరేగా ఏ ఐ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు దండుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడుతున్నారని మండిపడ్డారు,నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడుపుతున్నారని మండిపడ్డారు, శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలలో విద్యార్థులకు రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు ఫీజులు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలో సీబీఎస్ఈ పర్మిషన్ లేకపోయినా సీబీఎస్సీ అని ఏర్పాటు చేసుకొని ఇక్కడున్నటువంటి విద్యార్థుల స్కూల్లకికి తీసుకొని వెళ్లి పరీక్షలు రాపిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు చేస్తున్నటువంటి విద్యా దోపిడీ మాఫియా జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసినా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వేల రూపాయలు దండుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మేము విద్యార్థులకు ప్రతి శనివారం సెలవు ప్రకటించాలి నో బ్యాక్ డే ఉండాలి ,క్రీడలు ఆడించాలని పత్రికా ప్రకటన ఇస్తున్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతూ విద్యార్థులను క్రీడల వైపు చూడకుండా వారిని యంత్రాల్లాగా తయారు చేసే విధంగా శ్రీ చైతన్య , నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య, నారాయణ విద్యా సమస్యలు చేస్తున్న దోపిడీని అడ్డుకట్టు వేయకపోతే సోమవారం నుంచి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపు ఇవ్వడం జరుగుతుంది. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే డిఈఓ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని ఈ సందరరేగా హెచ్చరించారు.

## భారతదేశాన్ని దేవాలయాల దేశం అని పిలుస్తారు.



మంత్రాలయం జూన్ 11 (నందిదినపత్రిక ప్రతినిధి) మనదేశంలో అత్యంత పురాతనమైన, ప్రసిద్ధిగాంచిన దేవాలయాలు చాలా ఉన్నాయి. వాటిలో అనేక రహస్యాలు దాగి ఉన్నాయి. అలాంటి ఒక ఆలయం కరా?టకలోని తాలిలో ఉంది, దీని పేరు వేణుగోపాలస్వామి ఆలయం. ఈఆలయంలో శ్రీక ృష?డి వేణునాదం వినిపిస్తుందట. ఈఆలయం కరా?టకలోని అదుతేమైన దేవాలయాలలో ఒకటి. ఇది కరా?టకలోని హొసా కన్నం బాడిలోని క ృష?రాజసాగర్ ఆనకట్ట సమీపంలో నిర్మించ బడిఉంది. ఈఆలయంలో శ్రీక ృష?ని వేణువు నుంచి స్వరం వినిపిస్తుందని చెబుతారు. అయితే ఈవేణు నాదం ఎక్కడి నుంచి వస్తుదో ఇప్పటివరకు ఎవరూ కనుగొన లేకపోయారు. ఇదేఆలయాన్ని అమరమైన ఆలయంగా చేసింది. శ్రీక ృష?డు వేణువు వాయిస్తాడు! ఈ ఆలయం క ృష?సాగర్ ఆనకట్టసమీపంలో నిర్మించబడింది. ఇక్కడ క ృష?డు వేణువు వాయిస్తున్న విగ్రహం ఉంది. వేణువు అంటే మురళి అని అర్థం. పురాణాల ప్రకారం శ్రీక ృష?డు తన ఆవుల మందతో ఇక్కడ కూర్చుని వేణువు వాయించేవాడని చెబుతారు. అందుకే నేటికీ ఈఆలయంలో వేణువు వాయిద్యం వినిపిస్తుందట. ఈశబ్దం ఎక్కడి నుంచి వస్తుందో ఇప్పటి వరకు ఎవరూ కనుగొనలేకపోయారు.

**70 సంవత్సరాలు నీటిలోనే ఉండిపోయిన ఆలయం** ఈశ్రీక ృష?ని ఆలయ కథ చాలా అదుతేంగా వినడానికి నమ్మశక్యం కానిదినిపిస్తుంది. కరా?టకలోని హొవా కన్నం బాడిలోని క ృష?రాజ సాగర్ ఆనకట్ట సమీపంలో వేణుగోపాలస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయాన్ని హొయసల రాజవంశం వారు నిర్మించారు. ఈఆలయ సముదాయం దాదాపు 50 ఎకరాలలో విస్తరించి ఉంది. కేఆర్ఎస్ ఆనకట్ట పూర్తయిన తర్వాత, మొత్తం కన్నంబాడి నీటిలో మునిగిపోయింది. దీనితో పాటు ఆలయం కూడా 70 సంవత్సరాలకు పైగా నీటిలో మునిగిపోయింది. ఈ ఆలయ పునరుద్ధరణ 2011 సంవత్సరంలో పూర్తయింది. ఆలయనిర్మాణం వేణుగోపాలస్వామి ఆలయ సముదాయం దాదాపు 50ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈఆలయానికి రెండు వైపులా వరండాలతో కూడిన భవనం ఉంది. దీని చుట్టూ కేశవ (క ృష?డి) విగ్రహాలున్నాయి. దక్షిణం వైపున ఉన్న గదిలో గోపాలక ృష?డి విగ్రహం ఉంది.

## అర్హులైన వారికి పోజీషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి

### - తహసీల్దార్ ఉమారాణి

కొత్తపల్లి- నంది పత్రిక : మండలంలో నూతన గ ృహాల మంజూరుకోరకు లబ్ధిదారులు పోజీషన్ సర్టిఫికెట్ల కోసం ధరఖాస్తు చేసుకుంటే అర్హులైనవారికి వాటిని మంజూరు చేయాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో గ ృహాలు నిర్మించుకొనేందుకు పోజీషన్ సర్టిఫికెట్ అవసరమన్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి వెంటనే మంజూరు చేయాలని చెప్పారు. మండలంలో 850 మందికి పైగా నూతన గ ృహాల నిర్మాణంకోసం ధరఖాస్తు చేసుకొన్నారన్నారు. ఇందులో 250 మంది మాత్రమే పోజిషన్ సర్టిఫికేట్లు పొందారన్నారు. మిగిలిన వారికి కూడా వాటిని ఇవ్వాలని చెప్పారు. ఇంతవరు తీసుకోని వారు ఎందుకు తీసుకోవడంలేదు సమస్యను గుర్తించి వారికి కూడా మంజూరు చేయాలని వెల్లడించారు.

## ఫిట్నెస్ లేని పాఠశాల మరియు కళాశాల బస్సులపై చర్యలు తీసుకోవాలి.

**కడప నంది పత్రిక ప్రతినిధి జూన్ 11** ఉప రవాణా శాఖ పరిపాలన అధికారి ఇ.వై. ప్రకాష్ కు వినతి పత్రం అందజేత ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పిఎస్ఎఫ్) రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ కడప నగరంలోని ఊటుకూరు నందు గల జిల్లా రవాణా శాఖ కార్యాలయం నందు రవాణా శాఖ పరిపాలన అధికారి ఇ .వై. ప్రకాష్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందరరేగా ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలకు సంబంధించి కాలం చెల్లిన బస్సులు మరియు ఫిట్నెస్ లేకుండా రోడ్డు రవాణా వాహన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొల్యూషన్ సర్టిఫికెట్ , ఇన్సూరెన్స్, పన్ను చెల్లింపు రసీదు తో పాటు, డ్రైవర్ లైసెన్సు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మరియు బస్సులు అద్దాలకు గ్రిల్స్ వంటివి ఏర్పాటు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి కళాశాలలో పాఠశాలల బస్సులను తనిఖీలు నిర్వహించి అటువంటి బస్సులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయుచున్నాము.ఎటువంటి లైసెన్సులు లేని డ్రైవర్ల నియమించుకొని నడుపుతున్న దాదాపు జిల్లా వ్యాప్తంగా దాదాపు వెయ్యి నుండి 2000 బస్సుల వరకు నడుస్తూ ఉన్నాయి అటువంటి బస్సులపై చర్యలు తీసుకోవాలని. అలాగే కొన్ని పాఠశాలలో 60 సంవత్సరాలకు పైబడిన వ్యక్తులను బస్సు డ్రైవర్లుగా నియమించుకుని వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే విద్యార్థులకు ఏమవుతుందో అని ఆందోళన కలుగుతుంది వెంటనే దీనిపైన ఉన్నతాధికారుల స్పందించి తగు చర్యలు తీసుకొని ఎలా చూడాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం. స్కూల్ బస్సులలో సాధారణంగా 25 నుంచి 40 వరకు సిటింగ్ కెపాసిటీ ఉంటుంది కానీ కొన్ని యాజమాన్యాలు 40 నుంచి 65 మంది దాకా విద్యార్థులను ఎక్కించి ప్రయాణం చేస్తున్నటువంటి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈ సందరరేగా హెచ్చరిస్తున్నాం లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా విద్యార్థి యువజన ప్రజాసంకల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాము అని ఈ సందరరేగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుభాన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.కళాశాల బస్సులపై చర్యలు తీసుకోవాలి.లి ఉప రవాణా శాఖ పరిపాలన అధికారి ఇ.వై. ప్రకాష్ కు వినతి పత్రం అందజేత ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పిఎస్ఎఫ్) రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ కడప నగరంలోని ఊటుకూరు నందు గల జిల్లా రవాణా శాఖ కార్యాలయం నందు రవాణా శాఖ పరిపాలన అధికారి ఇ .వై. ప్రకాష్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందరరేగా ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలకు సంబంధించి కాలం చెల్లిన బస్సులు మరియు ఫిట్నెస్ లేకుండా రోడ్డు రవాణా వాహన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొల్యూషన్ సర్టిఫికెట్ , ఇన్సూరెన్స్, పన్ను చెల్లింపు రసీదు తో పాటు, డ్రైవర్ లైసెన్సు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మరియు బస్సులు అద్దాలకు గ్రిల్స్ వంటివి ఏర్పాటు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి కళాశాలలో పాఠశాలల బస్సులను తనిఖీలు నిర్వహించి అటువంటి బస్సులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయుచున్నాము.ఎటువంటి లైసెన్సులు లేని డ్రైవర్ల నియమించుకొని నడుపుతున్న దాదాపు జిల్లా వ్యాప్తంగా



దాదాపు వెయ్యి నుండి 2000 బస్సుల వరకు నడుస్తూ ఉన్నాయి అటువంటి బస్సులపై చర్యలు తీసుకోవాలని. అలాగే కొన్ని పాఠశాలలో 60 సంవత్సరాలకు పైబడిన వ్యక్తులను బస్సు డ్రైవర్లుగా నియమించుకుని వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే విద్యార్థులకు ఏమవుతుందో అని ఆందోళన కలుగుతుంది వెంటనే దీనిపైన ఉన్నతాధికారుల స్పందించి తగు చర్యలు తీసుకొని ఎలా చూడాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం. స్కూల్ బస్సులలో సాధారణంగా 25 నుంచి 40 వరకు సిటింగ్ కెపాసిటీ ఉంటుంది కానీ కొన్ని యాజమాన్యాలు 40 నుంచి 65 మంది దాకా విద్యార్థులను ఎక్కించి ప్రయాణం చేస్తున్నటువంటి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈ సందరరేగా హెచ్చరిస్తున్నాం లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా విద్యార్థి యువజన ప్రజాసంకల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాము అని ఈ సందరరేగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుభాన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## భూసర్వేకు రైతుల సహకారం అవసరం




**రుద్రవరం ప్రతినిధి జూన్ 11 (నంది పత్రిక):** రుద్రవరం మండలం, ఆర్. నాగులవరం పొలిమేరలో ప్రస్తుతం జరుగుతున్న భూసర్వే పనులకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) నరసింహ విజ్ఞప్తి చేశారు. భూసర్వే విజయవంతంగా పూర్తి కావాలంటే రైతుల భాగస్వామ్యం అత్యవసరమని తెలిపారు. చాలా మంది రైతులు నోటీసులు అందినప్పటికీ తమ పొలాల వద్దకు రావడం లేదని %ఎ=ా% నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సర్వే పనులను ఆలస్యం చేయడమే కాకుండా, భూముల రికార్డుల ప్రక్షాళనలో జాప్యానికి దారితీస్తుందని ఆయన అన్నారు. పొలం హద్దులు చూపించాలి: నోటీసులు అందిన ప్రతి రైతు తప్పనిసరిగా తమ పొలం హద్దులను సర్వే అధికారులకు చూపించాలని స్పష్టం చేశారు. ఇది భూముల కొలతలను, సరిహద్దులను ఖచ్చితంగా నమోదు చేయడానికి సహాయపడుతుంది. అందుబాటులో లేకపోతే సమాచారం ఇవ్వాలిలి: ఒకవేళ నోటీసు అందిన రోజున రైతులు ఏదైనా కారణంతో అందుబాటులో లేకపోతే, మరుసటి రోజునైనా తక్షణమే లేదా సర్వే అధికారులను సంప్రదించి తమ పొలం హద్దులను చూపించాలని ఆయన సూచించారు. సహకారం అందించాలిలి: భూసర్వే అనేది ప్రభుత్వ కార్యక్రమమని, దీనికి ప్రతి ఒక్క రైతు సహకారం అందించాలని కోరారు. రైతులు అందించే సహకారం వలన భూ రికార్డులు పక్కాగా తయారై, భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా నివారించవచ్చు భూసర్వే ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి కావాలంటే రైతుల క్రియాశీలక భాగస్వామ్యం అనివార్యం. రైతులందరూ ముందుకు వచ్చి తమ పొలం హద్దులను చూపించి, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

# "రసాయనిక వ్యవసాయం వద్దు" - " సేంద్రియ వ్యవసాయమే ముద్దు"



**ముద్దనూరు నంది పత్రిక ప్రతినిధి జూన్ 11** పక ృతి వ్యవసాయ అభ్యుదయ రైతు ద్వారక నాథ్ రెడ్డి సాగు పద్ధతులు భేష్. పక ృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి.మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి. ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె రెవెన్యూ గ్రామంలో రైతు ద్వారక నాథ్ రెడ్డి గారి పొలంలో అవలంభిస్తున్న పక ృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రైతులు సహజ సిద్ధ పద్ధతులను అవలంభిస్తూ పక ృతి వ్యవసాయ విధానాల ద్వారా పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చు తో అధిక దిగుబడులు సాధించి తద్వారా అధిక ఆదాయం పొందవచ్చును అన్నారు.రైతు ద్వారక నాథ్ రెడ్డి తనకున్న పొలంలో పక ృతి వ్యవసాయ సిబ్బంది సూచనలు సలహాలు పాటిస్తూ వారి సలహాల మేరకు పియండియస్ పద్ధతిలో సాగు చేసిన పొలాన్ని పరిశీలించారు.తదుపరి వివిధ రకాల కషాయాలను తయారు చేసే విధానం ను పరిశీలించి వారిని అడిగి తన అనుభవాలను తెలుసు కున్నట్లు తెలిపారు.వేప గింజల కషాయం,చేప బెల్లం ద్రావణం,దశ పర్ని కషాయం,ద్రవ జీవామ ృతం మొదలగు వాటిని పరిశీలించి తగు సూచనలు అందించారు.రాబోయే రోజుల్లో ప్రతి రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి, క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతులు,సహజ సిద్ధ పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేయాలి అన్నారు.తదుపరి ద్రవ జీవామ ృతం తో టైపు2ఘన జీవామ ృతం లో కలిపే విధానం ని పరిశీలించినట్లు తెలిపారు. తదుపరి మునగల రమణారెడ్డి గారి పొలంలో సాగు చేసిన వివిధ రకాల పండ్ల మొక్కలను పరిశీలించి తదుపరి పొలం




లో ఏర్పాటుచేసుకున్న నీటి సంపును పరిశీలించినట్లు తెలిపారు.పక ృతి వ్యవసాయం సాగు కొరకు పెంచుకుంటున్న నాటు ఆవును చూసి రైతుతో సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయ సాగు పద్ధతులు చక్కగా చేస్తున్నారని రైతును అభినందించి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పక ృతి వ్యవసాయ విభాగం యల్ 1 ఆర్.రామ సుధ, ఐసిర్పి రాధిక, నాగలక్ష్మీ దేవి,రామాంజినమ్మ,ఆర్.సల్మా, మరియు పక ృతి వ్యవసాయ రైతులు యమ్.ద్వారక నాథ్ రెడ్డి ,యమ్.రమణా రెడ్డి తదితర రైతు కూలీలు పాల్గొన్నారు.

## అనాధ బాలకార్మికులం..!

### కామాంధులు తిని వదిలేసిన చిదిమేసిన ఎంగిలి విస్తరాకులం మేము మేము అనాధ బాలకార్మికులం..!





**అలేరు నంది పత్రిక ప్రతినిధి జూన్ 11** బ్రతుకు కోసం మెతుకుకోసం పోరాటం చేస్తున్న ఆరవ పంచభూతమైన ఆకలికి వారసులం మేము మేము అనాధ బాలకార్మికులం..! రోజంతా మస్తు పని చేస్తాం...కడుపును పస్తులు ఉంచుతాం... వెట్టిచాకిరి చేస్తున్న భావిభారత పౌరులం మేము మేము అనాధ బాలకార్మికులం..! సమాజంలో తన్నులు తిట్లు అవార్డులు పొంది ఉదయిస్తున్న సూర్యులం మేమ మేము అనాధ బాలకార్మికులం..! ఇరానీ హోటల్ నుండి ఇటుకల బట్టీల వరకు అంతట కట్టు బానిసలమై జీవనోపాధి కోసం బాల్యాన్ని బలిపశువులుగా చేస్తూ... మోములో మోదమంటే ఎరగనోల్లం మేము మేము అనాధ బాలకార్మికులం..! మేము అనాధ బాలకార్మికులం..! బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం! బంగరు భవితకు బాటలు వేద్దాం!! ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం (జూన్ 12) సందర్భంగా..బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి మనం అంతా కలిసి పనిచేయాలని ముఖ్యంగా ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలని కోరుకుంటూ..వారికి మంచి రోజులు రావాలని కోరుకుంటూ... రచన??మంజుల పత్తిపాటి (కవయిత్రి). ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్. యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218.

## ఈనెల 13న నిర్వహించే స్టూడెంట్ యోగా కార్యక్రమం విజయవంతం చేయాలి..

### సర్. సిఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్ లో 8వేల మంది విద్యార్థినీ, విద్యార్థులచే యోగా కార్యక్రమాల నిర్వహణకు సన్నద్ధం కావాలి. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ఏలూరుచీఫ్ బ్యూరో,జూన్,11:నంది పత్రిక** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 13వ తేదీన స్టూడెంట్ థీమ్ తో సుమారు 8వేల మంది విద్యార్థినీ, విద్యార్థులతో జిల్లాస్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఈనెల 13వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై విద్యా, ఆయూష్, నగరపాలక సంస్థ, రెవిన్యూ, సంబంధిత శాఖలతో జిల్లా కలెక్టర్ టెలీకానారేన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 6.30 గంటల నుంచి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించే సర్. సిఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో యోగాసనాల నిర్వహణకు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. త్రాగునీరు ఏర్పాట్లుతోపాటు కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు రిప్రెష్మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం అందరికి గుర్తుండిపోయేలా విజయవంతంగా నిర్వహించాలన్నారు. పాఠశాలల వారీగా ఎంత మంది విద్యార్థులు హాజరవుతారో సంబంధిత నోడల్ అధికారి వివరాలు అందించాలన్నారు. స్థానిక సర్. సిఆర్.రెడ్డి విద్యాసంస్థల నుంచి ఆశ్రమం వైద్య కళాశాల, ఇతర ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ఎక్కువ మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిటిజన్ రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఇంతవరకు 8,00,193 మంది పేర్లను నమోదు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా లక్ష్యానికి అనుగుణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసేందుకు సంబంధిత యంపిడివోలు, అధికారులు, సచివాలయ సిబ్బంది



చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లాస్దాయిలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జెడ్పి సిఇఓ భీమేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఇఓ ఎం వెంకట లక్ష్మమ్మ, నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పి-4 పాలసీ..

### ప్రతి ఇంటికి అభివృద్ధి-ప్రతి జీవితానికి ప్రగతి.. పి.4 కింద పేద గొర్రెల కాపరికి అండగా నిలిచిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**ఏలూరుచీఫ్ బ్యూరో,జూన్,11:నంది పత్రిక** పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమానికి వన్నెతెచ్చే విధంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిలుస్తారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం దుగ్గిరాలలో పి-4 విధానం కింద దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాక ృష?య్య(చంటి), స్వఛ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె. పట్టాభిల తో కలిసి దెందులూరుకు చెందిన పంది శ్రీను జీవనోపాధికి 100 గొర్రెలను మంత్రి అచ్చెన్నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రం అగ్రస్ధానంలో ఉండాలనే లక్ష్యంతో రూపొందించిన పి-4 విధానం పేదరికంలో ఉన్న ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ దిశగా దెందులూరు నియోజకవర్గంలో స్వయంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పంది శ్రీను అనే వ్యక్తికి 100 గొర్రెలు అందజేసి వాటిని ఒక సంవత్సరంపాటు పెంచుకోవడం ద్వారా వాటి ద్వారా కలిగే సంతానాన్ని అతను ఉంచుకుని ఆతర్వాత తిరిగి ఆ 100 గొర్రెలను అందజేస్తే వాటిని మరో కుటుంబానికి అందించి వారి జీవన స్థితిని మెరుగుపరచేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్ ఆలోచన ఆదర్శనీయమని మంత్రి అభినందించారు. ఈ సందర్బంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో 500 జీవాలు పంది శ్రీను కలిగివుండి కొన్ని కారణాలవల్ల నష్టపోయాడన్నారు. ఈ ద ృష్ట్యా వారి జీవనానికి దోహదపడేందుకు సంవత్సర కాలంపాటు 100 గొర్రెలను పెంచుకొని తద్వారా ఉత్పత్తయ్యే గొర్రెపిల్లలను అతను పెంచుకని, ముందు ఇచ్చిన గొర్రెలను తిరిగి ఇచ్చే ఒప్పందాన్ని అమలు చేస్తున్నామన్నారు. తద్వారా వాటిని తిరిగి ఇతరులకు ఇవ్వాలనే ఆలోచన ఉందన్నారు. ఈ గొర్రెలన్నిటికి ఇన్సూరెన్స్ చేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాక ృష?య్య(చంటి), స్వఛ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె. పట్టాభి మాట్లాడుతూ స్ధానికి భాగస్వామ్యం, స్ధానిక అవసరాలకు అనుగుణంగా అభివ ృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా చూచుకోవడానికి, పేదరికం నిర్మూలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పి-4 కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే సరైన నిర్వచనంతో కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు.




## ఏ రైతుకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం వెంటనే స్పందిస్తుంది

### రైతు పంటల నాణ్యతపై దృష్టి పెట్టాలి వంగూరు విజయగార్డెన్స్ లో కోకో రైతుల సమస్యలు తెలుసుకున్న-రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజారపు అచ్చెన్నాయుడు

**ఏలూరు(పెదవేగి)చీఫ్ బ్యూరో, జూన్, 11 నంది పత్రిక** రాష్ట్రంలో ఏ రైతుకు కష్టం వచ్చినా ప్రభుత్వం వెంటనే స్పందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజారపు అచ్చెన్నాయుడు అన్నారు. పెదవేగి మండలం వంగూరులోని విజయ గార్డెన్స్ లో కోకో రైతులను కలుసుకుని వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రతీ రైతు తాను పం డించే పంటల నాణ్యతపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు. నాణ్యమైన పంటలకు అధిక ధర లభిస్తుందన్నారు. జిల్లాలో కోకో రైతులు సమస్యలను స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తెలియజేసిన వెంటనే ఏలూరులో కోకో రైతులు, కంపెనీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేసి కోకో కేజీ 500 రూపాయలకు కొనుగోలు చేసేలా సమస్య పరిష్కారానికి



చర్యలు తీసుకున్నామని, దీనిలో 50 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ గా రైతుకు అందిస్తుందన్నారు. కోకో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, రైతుల వద్ద ఉన్న కోకో పంటను కంపెనీలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాబోయే సంవత్సరం నుండి ఆయిల్ పామ్ కు గిట్టుబాటు ధర నిర?యం వంటి పాలసీని కోకో పంటకు కూడా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వారంలో రెండు రోజులు రైతుల సమస్యపైనే అధికారులు, మంత్రులతో చర్చిస్తుంటారన్నారు. గుంటూరులో మిర్చి రైతుల సమస్యకు, ప్రకాశం జిల్లాలో పొగాకు రైతుల సమస్యలపై , చిత్తూరు లో మామిడి రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించిందన్నారు. వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ కోకో పంటను రైతులనుండి పూర్తిగా కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని, కోకో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. రైతులు నాణ్యమైన పంటలు పండించేందుకు క ృషిచేయాలని, నాణ్యమైన పంటలతో అధిక రేటు లభిస్తుందన్నారు.దెందులూరు శాసనసభ్యులు చింత మనేని ప్రభాకర్ మాట్లాడుతూ కోకో రైతుల మనోభావాలను ద ృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కోకో రైతుల నుండి మిగిలి ఉన్న పంట మొత్తాన్ని కొనుగోలుకు చర్యలు తీసుకున్నారాణి ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలియజేసారు. వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, వ్యవసాయ కమిషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, హార్టికల్చర్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి రవికుమార్, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ప్రభ ృతులు పాల్గొన్నారు.



# ఈనెల 20వ తేదీన రైతులకు అన్నదాతా..సుఖీభవ



**వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా చేస్తున్నాం సాగులోయాంత్రీకరణనుప్రోత్సహి స్తున్నాం...యంత్రపరికరాలు, డ్రోన్లు అందిస్తున్నాం వంగూరులో నాగలితో పొలం దున్ని 'ఏరువాక పూరి?మ' కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు**

**ఏలూరుపెదవేగిచీఫ్ బ్యూరో, జూన్, 11 నంది పత్రిక:** ఈనెల 20వ తేదీ నుండి రాష్ట్రంలోని రైతులకు అన్నదాతా..సుఖీభవ కార్యక్రమం కింద ఆర్థిక సహాయం అందించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజారపు అచ్చెన్నాయుడు చెప్పారు. పెదవేగి మండలం వంగూరు గ్రామంలో బుధవారం నాగలితో పొలం దున్ని 'ఏరువాక పూరి?మ' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, వ్యవసాయ కమిషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, హార్టికల్చర్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు, దెందులూరు ఎమ్మెల్యే, చింతమనేని ప్రభాకర్, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. రాష్ట్రప్రభుత్వానికి ఆర్థిక పరిస్థితులు అనుకూలించనప్పటికీ రైతులకు మేలు చేసే కార్యక్రమంలో మాత్రం ఎటువంటి రాజీ పడేదిలేదన్నారు. గత ప్రభుత్వం రైతు సంక్షేమంపై మాటలకే పరిమితమైందని, చేతలలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం రైతులకు బకాయిపడిన 1640 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించామని, రబీ, ఖరీఫ్ సీజన్లో ధాన్యం పండించిన రైతులకు ఎటువంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడంతోపాటు ధాన్యం అందించిన 24 గంటలలోగా ధాన్యం సొమ్మును రైతుల ఖాతాలో జమచేసి ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతులకు పచ్చా రొట్టి విత్తనాలు అందిస్తున్నామని, భూసార పరీక్ష ఫలితాలను రైతులకు అందించి సూక్ష్మ పోషకాలు రైతులకు అందిస్తున్నామన్నారు. రైతులకు సాగులో యాంత్రీకరణను ప్రోత్సహించి, యంత్రపరికరాలను సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. సాగులో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రసాయనిక ఎరువుల వినియోగం బాగా పెరిగిందని, దానిని పూర్తిగా నివారించడానికి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయం కారణంగా ప్రజలకు ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభించడమేకాక, రైతుకు సాగు ఖర్చు తగ్గుతుందని, పంటలకు అధిక ధర, భూసారం



కూడా పెరుగుతుందన్నారు. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా రైతులకు మేలు చేసే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. వ్యవసాయంతోపాటు, అనుబంధ రంగాలైన హార్టికల్చర్, ఆక్వా రైతులను కూడా ఆదుకుంటున్నామని, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పథకాలను 50 నుండి 90 శాతం సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. ఏలూరు జిల్లాలో కోకో రైతుల సమస్య, గుంటూరు మిర్చి రైతుల సమస్య, చిత్తూరు లో మామిడి రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి రవికుమార్, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ప్రభృతులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి .. తన ధ్యేయం ఎమ్మెల్యే బుడ్డా,




**రూ-1, 11 కోట్ల రింగ్ రోడ్డు నిర్మాణం భూమి పూజ,**
**రూ-18 లక్షలతో హిందూ స్మశాన వాటికకు ప్రహరీ గోడ,**
**పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా,**
**అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికే సాధ్యం ,**

**ఆత్మకూరు జూన్ 11 నంది పత్రిక,** రాష్ట్రంలోని నియోజకవర్గలలో శ్రీశైలం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దడమే ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, బుధవారం పట్టణంలో రూ -1,11 కోట్ల తో నిర్మించే రింగురోడ్డు నిర్మాణానికి,రూ, 18 లక్షలతో నిర్మించే ఇందు స్మశాన వాటికి ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసి ఎమ్మెల్యే బుడ్డా ప్రారంభించారు, ఈ సందరరేగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరులో ప్రజలకు ఉపాధి కల్పించే దిశగా అభివృద్ధి చేయడమే ధ్యేయమని అన్నారు, నియోజకవర్గంలో మొదటి ఏడాదిలోనే కోట్ల అభివృద్ధి పనులు చేశామని మరింత అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని అన్ని నియోజకవర్గాలకు ఆదర్శంగా ఉండేలా తీర్చి దిద్దుతామని అన్నారు, ఐదేళ్ల వైసిపి పాలనతో నియోజకవర్గ పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని, ప్రజలపై కపట ప్రేమ చూపిస్తూ నియోజకవర్గని ప్రజలను అధోగతి పాలు చేశారని మొండిపడ్డారు, పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ, 1,11 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టి పట్టణ రూపురేఖలు మారుస్తమని అన్నారు, అలాగే ఇందు స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి, రూ 18 లక్షలు మంజూరు చేయించి భూమి పూజ చేశామన్నారు, తమపై నమ్మకంతో



ఓటేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధికి చిరునామాగా నిలవడమే మా ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తున్నామని అన్నారు, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి సాధ్యమనే విధంగా మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

# జిల్లాలో 7 రహదారి నిర్మాణలకు రూ.10.89 కోట్లు కేటాయింపు





**-సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ సిసి రోడ్డు నిర్మాణానికి రూ.4.5 కోట్లు**
**-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల ప్రతినిధి. జూన్ 11. (నంది పత్రిక ):** జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరైన రహదారి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం స్థానిక సంజీవ్ గేటు వద్ద సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ వరకు వివిధ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డిఈ శ్రీధర్ రెడ్డి, అదనపు మున్సిపల్ కమీషనర్ దాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరైన వివిధ రహదారి పనులు, ఇతర నిర్మాణ పనులకు అనుమతులు రావడం జరిగిందన్నారు. జిల్లాలో రహదారి పనులు, తదితర మొత్తం 7 పనులకు గాను రూ. 10.89 కోట్లు కేటాయించారని, అదే విధంగా సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ వరకు నిర్మించనున్న సిమెంటు రోడ్లు నిర్మాణాలు చేయడానికి గాను రూ. 4.5 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున రహదారి, తదితర నిర్మాణ పనులకు అనుమతులు వచ్చేందుకు కృషి చేసిన రహదారి, భవనాల మౌలిక సదుపాయాల మంత్రి జనార్ధన్ రెడ్డికి జిల్లా ప్రజల తరపున కృత్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తైన సందరరేగా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన 968 పనులకు గాను 102.62 కోట్లతో ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 198 పనులకు రూ. 206.14 కోట్లకు సంబంధించిన శంకుస్థాపన చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాలు పంచుకోవాలన్నారు.లి అంతకుముందు వివిధ పథకాల క్రింద కేటాయించిన రహదారి పనులకు సంబంధించిన శిలఫలఖాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి ఆవిష్కరించారు.

# మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. జూన్ 10 . (నంది పత్రిక ):** జిల్లాలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని పటిష్టంగా అమలు పరుస్తూ మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టర్ నెంబర్ లో ప్రధానమంత్రి మత్స్య సంపద అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రిజర్వాయర్లలో చేపల ఉత్పత్తికి పటిష్ట చర్యలు తీసుకుంటూ మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పథకం ఫలితంగా చేపపిల్లల ఉత్పత్తిని స్థానికంగా పెంచటం ద్వారా రైతులు, మత్స్యకారులకు ప్రత్యక్ష లాభం చేకూరుతుందని తద్వారా గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్థితి మెరుగుపడి సర్వాంధ్ర ప్రగతికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ పథకం కింద నమోదైన 224 మంది లబ్ధిదారులలో ఇప్పటివరకు 129 యూనిట్లు భౌతికంగా స్థాపించబడ్డాయి. మిగిలిన 95 యూనిట్లను కూడా త్వరితగతిన అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన మేరకు రాష్ట్రంలోని చేపల ఉత్పత్తిని 15% నుండి 30% వరకు పెంచే లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందరరేగా, చేపపిల్లల కొరతను దృష్టిలో ఉంచుకొని నంద్యాల ప్రభుత్వ మత్స్య క్షేత్రాన్ని %=×ణఖీ% పథకం క్రింద అభివృద్ధి చేయాలని, అలాగే 7.5 ఎకరాల తంగడంచ మత్స్య క్షేత్రాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, వెలుగోడు రిజర్వాయర్ ప్రాంతంలో 15 ఎకరాలలో నూతనంగా చేపపిల్లల పెంపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, జిల్లాలో



చేపపిల్లల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో క్యాప్టివ్ సీడ్ నర్సరీలు ఏర్పాటు చేసి, మత్స్య సంఘాలు మరియు లాభసాటి సమూహాల ద్వారా స్వయం పెంపకం ద్వారా లబ్ధిదారులు స్వావలంబన సాధించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య సంపద అధికారి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

**2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆన్లైన్ ద్వారా టాక్స్ వసూళ్లను ప్రారంభించాలి.**
**అనుమతులు లేని లే అవుట్ లలో నిర్మాణాలకు అనుమతించరాదు.**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 11 నంది పత్రిక** బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి త్రాగునీరు, పన్ను వసూళ్లు, శానిటేషన్, అనుమతులు లేని లేఅవుట్లలో నిర్మాణాలు, తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ కాలువలకు నీరు విడుదల అయినందున మంచినీటి చెరువులలో నీరు నింపుకొని సురక్షతమైన త్రాగునీరును ప్రజలకు సరఫరా చేయాలన్నారు. ముందుగా ట్యాంకులు, పైప్ లైన్ లీకేజీల మరమ్మత్తులు ఏమైనా ఉంటే వెంటనే రిపేర్లు పూర్తి చేయాలన్నారు. తాగునీరు కలుషితం అయితే డయేరియా ప్రభలే అవకాశం ఉందని కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో త్రాగునీటికి ఎక్కడైనా సమస్య ఉంటే ట్యాంకుల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. 2025 –26 సంవత్సరానికి ఆన్లైన్ ద్వారా పన్ను వసూళ్లను సత్వరమే ప్రారంభించాలన్నారు. స్వరా?ంధ్ర స్వఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడో శనివారం మాత్రమే కాకుండా నిరంతరం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయటంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్వఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీ షెడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి నూటికి నూరు శాతం పనిచేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా అనధికార లేఅవుట్లు వేసి నిర్మాణాలు చేపడుతున్నారని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు మార్జిన్లు, కాలవ గట్లు ఆక్రమించుకొని చిన్న, చిన్న టెంపుల్స్ నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోకుండా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. అక్రమణాల తొలగింపు సందరరేలో కొంతమంది కోర్టుకు వెళ్తున్నారని, కోర్టు ఆర్డర్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కానారేన్స్ లో గ్రామ, వార్డు సచివాలయ అధికారి మరియు ఇన్చార్జి డిపిఓ వై.దోసి రెడ్డి, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, డి ఎల్ పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేద్దాం..

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**




**భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 11నంది పత్రిక** "అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం" సందరరేగా బుధవారం జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం చౌక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.లక్ష్మి, జిల్లా చైల్డ్ వెలారే అధికారి ఆర్.రాజేష్, క్రాప్ డిస్టిక్ కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాసరావు, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్, సత్య సుధామ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 12వ తేదీన అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండి చదువుకునే విధంగా కృషి చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. 14 సంవత్సరాల వయసు లోపు ఉన్న బాలలను దుకాణములు, సంస్థలు, హెూటల్స్, డాబాలు, రెస్టారెంటీలు, కర్మాగారాలు, ఫ్యాక్టరీలు, వర్క్ షాపులు, ఇళ్లలోనూ ఎక్కడైనా నిబంధనలను ఉల్లంఘించి బాలలతో పని చేయించుకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులైన విద్య, పోలీస్, మహిళా శిశు సంక్షేమం, సాంఘీక సంక్షేమం, వైద్య ఆరోగ్య, రెవిన్యూ, స్వఛరేద సంస్థల సహకారంతో తనిఖీలు నిర్వహించి 2022 నుండి 2025 వరకు 93 మంది బాల కార్మికులను పని ప్రదేశాల నుండి విడుదల చేయించి పాఠశాలలు, కళాశాలలో చేర్పించడం జరిగిందన్నారు. ఆయా దుకాణ, సంస్థల యజమానులపై కనీస వేతన చట్టం అమలు చేసి రూ. 2,82,044/- లు వసూలు చేసి బాలలకు అందించడం జరిగిందన్నారు. 14 సంవత్సరాల లోపు వయసు గల బాల బాలికలను పనిలో నియమించుకున్న 31మంది దుకాణాలు, సంస్థల యజమానులపై ప్రాసిక్యూషన్ ఫైల్ చేయడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని, నేటి ప్రభుత్వం విద్యపై ఎంతో ఖర్చు పెడుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం ఏర్పాటుతో పాటు పుస్తకాలు, దుస్తులు కూడా ఉచితంగా అందజేస్తుందని అన్నారు. కళాశాల స్థాయి విద్య వరకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తమ పిల్లలను శ్రద్ధతో చదివించి వారికి సమాజంలో ఉన్నత స్థానం కల్పించాలని కోరారు ఈ ర్యాలీలో జిల్లా కార్మిక శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను బలవంతంగా పని చేయించడం నేరం





**ఆళ్లగడ్డ. జూన్ 11. (నంది పత్రిక ):** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ సూచనల మేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ శక్తి టీం మరియు చైల్డ్ లేబర్ ఆఫీసర్స్ తో కలిసి ఆళ్లగడ్డ లోని మెయిన్ రోడ్, కందుకూరు రోడ్డు , కోవెలకుంట్ల రోడ్డు మరియు నంద్యాల రోడ్డు ఏరియాలలో బట్టల షాపులు, మెకానిక్ షాపులలో చైల్డ్ లేబర్ గురించి తనిఖీలు చేయడం జరిగింది. బాల కార్మిక చట్టం అనేది పిల్లలను బలవంతంగా పని చేయించడం మరియు వారి బాల్యాన్ని నాశనం చేయకుండా రక్షించే ఒక చట్టం. ఈ చట్టం 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను పనిలో నియమించడాన్ని నిషేధిస్తుంది. 14 సంవత్సరంలోపు పిల్లలను పని లో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరం,అలా పనిలో నియమించుకున్న వారు శిక్షర్హులు అవుతారని అవగాహన కల్పించారు.

# రైతులు మెరుగైన దిగుబడిపై దృష్టి సారించాలి





**-రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. జూన్ 11. (నంది పత్రిక ):రైతులు మెరుగైన దిగుబడిని సాధించడానికి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆదాయాన్ని తగ్గించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణంలోని వ్యవసాయ పరశోధన కేంద్ర ప్రాంగణంలో ఏరువాక పౌర?మి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష?, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఇస్తున్న సూచనలు, సలహాలు పాటిస్తూ మెరుగైన దిగుబడి సాధిస్తూ పెట్టుబడిని తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నీటి సదుపాయం, సారవంతమైన భూమి సంవృద్ధిగా ఉందన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు బాగా కురిసే అవకాశం ఉందని, భూమి సారవంతంగా ఉంటేనే పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగి రైతులకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతు బాగుంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి పరంగా ముందుకు వెళుతుందన్నారు. రైతులకు అవసరమైన తోడ్పాటు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సిద్దంగా ఉందన్నారు. రైతులు పంట పొలాలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంట వేస్తూ ఉండాలన్నారు. చిరుధాన్యా పంటలైన కొర్రలు, రాగులు, సోయాబీన్ తదితర పంటలు వేసేలా రైతులను ప్రోత్సాహించాలన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంపై కూడా పెద్ద ఎత్తున దృష్టి సారించాలని జిల్లాలో పురుగుల మందులు, నీటిని అవసరానికి మించి వినియోగిస్తున్నారని వాటిని తగ్గించే దిశగా అవగాహన కల్పించాలన్నారు. రైతు కుటుంబాలు కూడా ఆనందంగా, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.




## మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించేందుకు ఏర్పాటు పూర్తి:

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**



బీమవరం పెనుమంత్ర:చీఫ్ బ్యూరో జూన్ 11నంది పత్రిక ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి పాఠశాలలు, హాస్టల్, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన, రుచికరమైన, ఆహారాన్ని అందించుటకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం పెనుమంత్ర మండలం మార్టేరు లో శ్రీ ఎస్ వి జి ఉన్నత పాఠశాల, పొలమూరు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా చేసిన ఫైన్ వెరైటీ రైస్ ప్యాకెట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. బియ్యం నాణ్యత ఎలా ఉన్నాయి, సరఫరా ఎలా జరిగాయి, వాటిని పిల్లలకు ఏ విధముగా తయారు చేసి పెట్టాలి దానిపై సిబ్బందితో మాట్లాడారు. పిల్లలకు రుచికరముగా నాణ్యతతో వంటలు తయారుచేసి పెట్టాలన్నారు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం వద్ద మెయిన్ గేటు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్నందున వాహనాల రాకపోకల వలన విద్యార్థులకు ప్రమాదకరంగా ఉందని స్థానికులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో పరిసరాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ గేటును తూర్పు వైపునున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఎనకవైపుకు రోడ్డు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రూ. 14.50 లక్షల వ్యయంతో జరుగుతున్న వసతి గృహం రిపేరు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యం ప్రకారం ప్రతి పిల్లవాడికి ఫైన్ క్వాలిటీ రైస్ తో భోజనం పెట్టేందుకు 15 రోజుల నుండి సివిల్ సప్లైస్, ఎడ్యుకేషన్, ఎస్సీ, బీసీ, ఎస్టీ శాఖలు కలిసి సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో 1,423 పాఠశాలలకు 75 వసతి గృహాలకు సంబంధించి 25 కేజీలు చొప్పున 10 వేల ప్యాకెట్లను సరఫరా చేయడం జరిగిందని అన్నారు. జూన్ 12వ తేదీ నుండి స్కూల్స్ రీఓపెన్ చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లలు అందరికీ మధ్యాహ్నం భోజనం కింద సన్న బియ్యంతో చేసిన అన్నం పెట్టాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర?యం మేరకు, ప్రతి పిల్లవానికి క్వాలిటీ ఆహారం అందించాలని ప్రభుత్వం నిర?యించిందన్నారు. దీనివలన పిల్లలందరూ పిల్లలందరూ ఇష్టముగా తింటారని అన్నారు. బియ్యం ప్యాకెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఏ రైతు ధాన్యం పండించాడు ఎక్కడ నుండి బియ్యం వచ్చినవి అనే వివరాలు తెలుస్తాయని అన్నారు. మన జిల్లాకు బాపట్ల నుండి బియ్యం రావడం జరిగిందని అన్నారు. జిల్లాలో 80 వేల మంది విద్యార్థులకు 18 రోజులు సరిపడా బియ్యాన్ని ఇప్పటికే పాఠశాలలకు, హాస్టల్స్ కు చేర్చినట్లు చెప్పారు. ప్రతి పాఠశాలలోనూ స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు మంత్రులను ఎమ్మెల్యేలను ఆహ్వానించి సన్న బియ్యంతో తయారు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి.శివరాం ప్రసాద్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయ రాజు, తాహసిల్దార్ వై.రవికుమార్, ఎంఈఓ యు.నాగేశ్వరరావు, ఏఎస్ డబ్ల్యు డి.ప్రసాద్, వార్డెన్ ఎంవి సూర్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# కుప్పంలో నకిలీ వైద్యుడు

**ఏఆర్ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి సుధారాణి**

**ఏ ఆర్ ఆసుపత్రికి తాళాలు వేసిన పోలీసులు**

చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) కుప్పం, జూన్ 11 : చిత్తూరు జిల్లా, కుప్పం పట్టణం, పాతపేట ప్యాలెస్ రోడ్డులో ఉన్న ఏ ఆర్ ఆసుపత్రిని చిత్తూరు జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ రాణి బుధవారం పరిశీలించారు. ఏ ఆర్ ఆసుపత్రిని పరిశీలించిన అనంతరం జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ... కుప్పంలో ఏ ఆర్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్న అరుణ్ అనంత్ నకిలీ వైద్యుడు అని పేర్కొన్నారు. తమిళనాడుకు క్రిష?గిరికి చెందిన నకిలీ వైద్యుడు అరుణ్ అనంత్ వద్ద ఎంబీబీఎస్ వైద్య పత్రాలు ఏవి లేవని ఆమె స్పష్టం చేశారు. ఏ ఆర్ ఆసుపత్రిలో ఫార్మసీని డ్రగ్ ఇన్స్పెక్టర్లు సీజ్ చేశారన్నారు నకిలీ వైద్యుడిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఏ ఆర్ ఆసుపత్రికి పోలీసులు తాళాలు వేశారు. ఆసుపత్రిలో వైద్యం చేస్తున్న అరుణ్ అనంత్ నకిలీ డాక్టర్ అని తేలడంతో కుప్పం కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు. తమిళనాడు రాష్ట్రం కృష?గిరికి చెందిన అరుణ్ సుమారు 8 నెలలుగా కుప్పంలో వైద్యం చేస్తున్నాడు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ వైద్యుడు అరుణ్ ను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే కుప్పం నియోజకవర్గంలోని ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులలో ఎవరైనా నకిలీ వైద్యులు వైద్యం అందిస్తున్నారా ? అనే కోణంలో జిల్లా వైద్యాధికారులు తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రైవేట్ ఆసుపత్రులపై నిఘా ఉంచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




## స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి , కమిషనర్ మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 11 నంది పత్రిక ఒకటవ డివిజన్ పరిధిలోని పద్మావతినగర్ లో నిర్మించిన ఎంపిపి స్కూల్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. స్కూల్ ఆవరణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్డీఏ కూటమి వచ్చిన వెంటనే స్కూల్ పనులు ప్రారంభించి ఏడాది లోపే ప్రారంభించుకోవడం విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధిపరిచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష?న్ విద్యామిత్ర పథకం కింద ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాసామాగ్రిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన తెలిపారు. పేదరికం చదవుకు అడ్డు రాకూడదని తల్లికి వందనం పథకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రశేపెట్టిందని ఆయన చెప్పారు. ఈ పథకం నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతలకు గురువారం స్కూల్స్ ప్రారంభం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని అమలు చేస్తూ డ్రాప్ అవుట్స్ ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిమ్మినాయుడుపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో స్కూల్ భవనం తొలగించారని అన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా చింతలచేను వద్ద స్కూల్ నిర్మించాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మండల పరిషత్ స్కూల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రారంభించామని అన్నారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు 60 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరందరి ఒక్కో క్లాస్ కు ప్రత్యేకంగా ఒక్కో గది ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష?, కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# 14న శ్రావణ్ కుమార్ నంద్యాల జిల్లా పర్యటన..

**పర్యటన ను విజయవంతం చేయండి..**

**పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి..**

**దళితులు, అంబేద్కర్ వాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి..**

**జై భీమ్ రావ్ భారత్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, దళిత రత్న నేషనల్ అవార్డు గ్రహీత, కేసీ చెన్నయ్య పిలుపు..**




నంద్యాల, నంది పత్రిక, జూన్ 11:- నంద్యాల జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలం కొలిమిగుండ్ల గ్రామానికి ఈనెల 14వ తారీకు ఉదయం 9 గంటలకు జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ విచ్చేస్తున్నారు. కావున ఉమ్మడి కర్నూలు జిల్లా లోని 14 నియోజకవర్గాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పార్టీ అధ్యక్షుల వారి పర్యటనను విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు కేసి చెన్నయ్య కోరారు. ప్రతి వాడ ప్రతి పల్లె ప్రతి మండలం నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. కేసీ చెన్నయ్య జై భీమ్ రావు భారత్ పార్టీ నంద్యాల జిల్లాజై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ నంద్యాల జిల్లా రాక జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలం కొలిమిగుండ్ల గ్రామానికి ఈనెల 14వ తారీకు ఉదయం 9 గంటలకు జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ విచ్చేస్తున్నారు..లి కావున ఉమ్మడి కర్నూలు జిల్లా లోని 14 నియోజకవర్గాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పార్టీ అధ్యక్షుల వారి పర్యటనను విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు కేసి చెన్నయ్య కోరారు. ప్రతి వాడ ప్రతి పల్లె ప్రతి మండలం నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేసీ చెన్నయ్య కోరారు..

## హైకోర్టు ఆదేశాలను రెవెన్యూ అధికారులు బేఖాతరు




మంత్రాలయం న్యూస్:- మండలం పరిధిలోని మాధవరం గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 238 లో గల భూమిలో మా పేరిట గత టిడిపి ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారని అయితే గత వైసిపి ప్రభుత్వంలో అక్కడే కొంత మందికి రెవిన్యూ అధికారులు మళ్లీ ఇంటి పట్టాలను మంజూరు చేయడం వల్ల హైకోర్టు ను ఆశ్రయించగా సంబంధిత సర్వే నెంబర్ పై స్టేటస్ కో ఇచ్చినా హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని బాధితులు పైబావి అనిత పరిమళ తెలిపారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ 15 సంవత్సరాలు క్రితం సర్వే నంబరు 238 లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చారని, గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరుతో అక్కడ వైసీపీ ప్రభుత్వం ఇతరులకు పట్టాలు ఇచ్చారని ,అప్పటికే అదే సర్వే నంబరు లో ఉన్న మహిళా లబ్ధిదారులు హైకోర్టు ను ఆశ్రయించగా రిట్ పిటిషన్ నంబరు 7830/2022 స్టేటస్ కో ఆదేశాలను ఇచ్చారని వారు తెలిపారు. అయితే బుధవారం మాకు సంబంధించిన స్థలంలో గ్రామానికి చెందిన నాయకులు జేసీబీ తో చదను చేసి మా స్థలాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారని చెప్పారు. ఈ విషయం పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మాకు సంబంధం లేదని మీరు రెవెన్యూ అధికారులను కలవాలని పోలీసులు చెప్పారని భాదితులు వాపోయారు. తాహల్దార్ ఎస్ రవి ని ఆశ్రయించగా వారు గ్రామ రెవెన్యూ అధికారి నరసప్ప, ఆర్ ఐ జనార్దన రావు స్థలానికి వెళ్ళి విచారించారు. తహసీల్దార్ హై కోర్టు ఆదేశాలు పాటిస్తామని బాధితులకు తెలిపారు.

## అమరాపురం తాసిల్దార్ లక్ష్మీనరసింహ బదిలీ

అమరాపురం నంది పత్రిక, జూన్ 11: మండలంలో ఇంచార్జ్ తాసిల్దార్గా విధులు నిర్వహించి లక్ష్మీనరసింహం మడకశిర రెగ్యులర్ తాసిల్దార్ గా బదిలీ అయినట్టు సమాచారం. అలానే అమరాపురం తాసిల్దార్ గా నల్లచెరువు నుండి బదిలీపై రవికుమార్ వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మండలంలో ఇటీవల కొద్ది కాలంలోనే రెవిన్యూ సమస్యలపై పట్టు వీడని విక్రమార్కుడిలా ప్రజాసేవకు తనదైన శైలిలో సేవలందించి బదిలీపై వెళుతున్న తాసిల్దార్ లక్ష్మీనరసింహం పట్ల ప్రజల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా రెవిన్యూ సమస్యలు పరిష్కరించే వారిలో మంచి తాసిల్దార్ ను బదిలీ చేశారని ముఖ్యంగా పేద ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఉదుగురు లో టి బి ముక్త్ భారత్ క్యాంపెయిన్



అమరాపురం నంది పత్రిక, న్యూస్ జూన్ 11: మండల పరిధిలోని హేమావతి పి హెచ్ సి పరిధిలో గల ఉదుగూరు గ్రామంలో హేమావతి పిహెచ్సి డాక్టర్ భార్గవ్ మరియు టిబి సూపర్వైజర్ సాయి కృష? ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ టి బి ముక్త్ భారత్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. టీబి ని గుర్తించడం పై వారు మాట్లాడుతూ ఇందులో రెండు వారాలకు మించి దగ్గు, రెండు వారాలకు మించి జ్వరం మరియు బరువు తగ్గడం ఇవన్ని టి బి లక్షణాలుగా వివరించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ లక్షణాలతో ఉన్నవారు గళ్ళ పరీక్ష చేయించు కోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ మ్ రక్షిత, ఎంఎల్ హెచ్పి పవిత్ర మరియు ఆశా వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో




రుద్రవరం ప్రతినిధి జూన్ 11(నంది పత్రిక): మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రుద్రవరం గ్రామ పొలాల్లో గల జంబుల పరమేశ్వరి దేవి ఆలయానికి ఉపాధి కూలీలతో నూతన రస్తా నిర్మాణ పనులు చేపట్టారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన ఈ పనులను జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను ఎంపీడీవో భాగ్యలక్ష్మి బుధవారం పరిశీలించారు. పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్న ఆమె, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కూలీల హాజరు పట్టికలను కూడా ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ సుబ్బన్న, టీఏ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి






## అబ్బీపురంలో రూ.65.10 లక్షలతో నిర్మించిన మంచినీటి సరఫరా ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా

**మహానంది జూన్ 11 (నంది పత్రిక):-** కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో జలజీవన్ మిషన్ కింద రూ.65.10 లక్షలతో నిర్మించిన మంచినీటి సరఫరా ట్యాంకును ప్రారంభించారు. ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి,సుపరిపాలన దిశగా ముందడుగు వేస్తుందన్నారు.ప్రభుత్వం వచ్చిన ఏడాది లోనే రికార్డు స్థాయిలో గ్రామాల్లో రహదారుల నిర్మాణం చేపట్టిందన్నారు.అనంతరం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకొని రాగా సమస్యలు అన్నింటిని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని రెడ్డి,సర్పంచ్ శవ్య శ్రీలక్ష్మి,ఎంపీడీవో మహబూబ్ దౌల,తహాశీల్దార్ రమాదేవి,ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఉమాకాంత్ రెడ్డి,ఏఈ పవన్ కుమార్,ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి,ఈవోఆర్డి నాగేంద్రుడు,పంచాయతీ సెక్రెటరీ శ్రీదివ్య,గ్రామ సచివాలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి,తెలుగుదేశం పార్టీ నాయకులు నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి,ఉల్లి మధు,మాజీ ఎంపీటీసీ దస్తగిరి,హరి ప్రసాద్ రెడ్డి,శ్యామల జనార్దన్ రెడ్డి,ఆర్.ఎస్ గాజులపల్లి సర్పంచ్ అస్లాం భాష,మిలటరీ సుబ్బారెడ్డి,టీడీపీ గ్రామ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి,పాశం రాజు,సుదర్శన్ రెడ్డి,గంగిశెట్టి మల్లికార్జున,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల కు ఫీజుల దోపిడీ అడ్డుకట్ట వేయాలి




**కడప నంది పత్రిక ప్రతినిధి జూన్ 11** కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అడ్డుకట్ట వేయాలని పాఠశాల ప్రాంతీయ సంయుక్త సంచాలకుల ఆర్జెడి కార్యాలయం ఎదుట పి.డి.ఎస్. యు ఆధ్వర్యంలో ఆందోళన రాయలసీమ 8 జిల్లాల పరిధిలో ఉన్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ల పేరుతో దోపిడికి గురి చేస్తున్నాయని ఆర్జెడి శామ్యూల్ స్పందించాలని కోరుతూ పిడిఎస్ యు ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ప్రాంతీయ సంయుక్త సంచాలకుల ఆర్జెడి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ రాయలసీమ పరిధిలో జిల్లాలో కొనసాగుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు అర్హత పరీక్ష పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తూ వ్యాపారం ముసుగులో యూనిఫామ్ ,పాఠ్యపుస్తకాలు వేలాది రూపాయలు విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి దోచుకుంటున్నారని,పలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు అయితే గుర్తింపు లేకుండా కొనసాగుతున్న అన్నారు. కార్పొరేట్,ప్రవేట్ పాఠశాలలకు సిబిఎస్ఈ అనుమతులు లేనప్పటికీ అనుమతులు ఉన్నాయని చెప్పి విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసగిస్తున్నారు అన్నారు.ఈ విషయం పై తమ పిడిఎస్ యు సంస్థ రాయలసీమ జిల్లాల పరిధిలో డిఈఓలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి విచారణ గాని చర్యలు గాని తీసుకోలేదని మండిపడ్డారు. కడప ప్రొద్దుటూరు ఎంఈవోలు గంగిరెడ్డి, సావిత్రిలు అనుమతులు ప్రైమరీ పాఠశాలలు లేనప్పటికీ అనధికారికంగా అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. అదేవిధంగా ఇటీవల బదిలీల భాగంగా ఆర్ జె డి కార్యాలయ సిబ్బంది అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రసాద్ రాయచోటికి బదిలీ అయినప్పటికీ మళ్లీ ఆర్జెడి కార్యాలయం డిప్యూటేషన్ గా కొనసాగడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.కావున ఇప్పటికైనా ఆర్జెడి స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించే దానికి ఆయా జిల్లాల డిఈవోలుకు ఆదేశాలు ఇవ్వాలని లేకపోతే మరింత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు మహేష్, ముబారక్ బాషా, రమణ, శ్రీనివాసులురెడ్డి, సాయి, రవీంద్ర, వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశాన్ని అమృత పాలన చేసిన బీజేపీ ప్రభుత్వం.







**మోదీ ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళు.**
**ఆహారభద్రత,ఆరోగ్యభద్రతపై ప్రత్యేక దృష్టి.**
**ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచంలో 4 వ స్థానం.**
**ప్రపంచదేశాల్లో భారత్ కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మోదీ సర్కార్.**
**ఆపరేషన్ సిందూర్ తో భారత్ సత్తా చూపించారు**

**నంద్యాల ప్రతినిధి. జూన్ 11. (నంది పత్రిక ):** భారత దేశంలో బిజెపి ప్రభుత్వం అమృత పాలన సాగించడంతో ప్రజల మన్నన పొందిందని డాక్టర్ వినిషా,మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.నంద్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ హయంలో 11 సంవత్సరాల అమృత కాలంగా పరిగణిస్తూ ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు,డాక్టర్ వినిషా,మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ హయంలో భారత దేశం లో అమృత పాలన సాగించడంతో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల మన్ననలు పొందిందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లు లా పెద్ద పీటం వేశారని అన్నారు.పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఆహార భద్రత,ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు.ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచంలో 4 స్తనానికి తీసుకొచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.ప్రపంచదేశాల్లో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు.కాశ్మీర్ లో పహల్గం లో టూరిస్టులపై ముష్కరుల దాడిలో 28 మందిని పొట్టన పెట్టుకోవడంతో ఆపరేషన్ సిందూర్ తో భారత్ సత్తా అందరికీ చూపించారన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజలకోసం 50 సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు.ఉచిత రేషన్,గ్రామీణ ఉపాధి హామీ,అమృత పథకం,స్వఛభారత్, విధీ దీపాలు,సి.సి.రోడ్లు,ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన,ప్రధాన మంత్రి ఉజ్వల యోజన,ప్రధాన మంత్రి మాతృ వందన యోజన,ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన,రైతులకు ఎరువులకు సబ్సిడీ,బాలింతలకు పౌష్టిక ఆహారం,పేద విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీయడానికి మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు,యువత కోసం ప్రధాన మంత్రి కోషల్ యోజన తదితర పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇంటి ఆదినారాయణ,మాజీ కౌన్సిలర్ మేడా మురలీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు పౌర్ణమి సందర్భంగా అన్నదానం



**రాజుపాలెం మండలం నంది పత్రిక ప్రతినిధి జూన్ 11** గోపల్లె గ్రామం నందు పౌర?మి పురస్కరించుకుని శ్రీ అవధూత సమర్థ సద్గురు కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం భజన కార్యక్రమం భక్తాదులు అందరూ వచ్చి పూజలు చేసి కయా కర్పూరాలు సమర్పించినారు గోపల్లె గ్రామ ప్రజలు భక్తాదులు చుట్టుపక్కల పల్లెల నుండి భక్తాదులందరూ వచ్చి అన్న ప్రసాదములు స్వీకరించారు

## నిత్యాన్నదాన పథకానికి విరాళం



**మహానంది,జూన్11 (నంది పత్రిక ):-** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులకోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి అమెరికాకు చెందిన భక్తులు విరాళాన్ని అందజేశారు.బుధవారం పిలిప్సన్ కు చెందిన నిత్యా రామసుబ్రహ్మణ్యం అనే భక్తుడు స్వామివారి దర్శనానికి వచ్చారు.ముందుగా శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివారి దర్శనం అనంతరం నిత్యాన్నదాన పథకానికి 5116 రూపాయలు అందజేశారు.వీరికి టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య స్వామివారి ప్రసాదాలతో పాటు అన్నదానబాండును అందజేశారు.వీరి వెంట శంకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# గాలివానకు నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం



## దెబ్బతిన్న అరటి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

**మహానంది జూన్ 11 (నంది పత్రిక):-** గాలివానకు నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.మహానంది మండలం తిమ్మాపురం,బుక్కాపురం, గ్రామాల్లో ఇటీవల అకాల ఈదురు గాలులతో కూడిన వర్షానికి పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు.రైతులు అధైర్య పడవద్దని అండగా ఉంటామన్నారు.అరటి పంట రైతులు ప్రతిసారి ఈదురు గాలులకు నష్టపోతున్నారని,ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.రైతులకు త్వరలో నష్టపరిహారం అందేలా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్,వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి,తహాశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌల,ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు శివశంకర్ చౌదరి,నాగపుల్లయ్య,టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు,బుడ్డా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాశం రాజు, సుదర్శన్ రెడ్డి,హార్టికల్చర్,అగ్రికల్చర్ అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం.

### అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవు.

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జూన్ 11:** రాష్ట్రంలోని నిరుపేద రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, ఈ చట్టం ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రం లోని రైతు వైదిక లో మంత్రి సీతక్కతో పాటు ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని భూభారతి చట్టం రెవిన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు.

**భూ సమస్యల గురించి రైతులను మంత్రి అడిగి తెలుసుకున్నారు.** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు తెచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, పేద రైతులకు న్యాయం జరగకుండా పెద్ద రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ చట్టంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి వీలు కల్పించడం జరిగిందని, అర్హులైన వారందరికీ అండగా ఉండేందుకు ప్రభుత్వం నిర?యం తీసుకుందని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు పట్టాలు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అనేక అంశాలతో భూ భారతి చట్టాన్ని పొందుపరిచారని, చట్టం అమలుపై రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా తీసుకొని విజయవంతం చేశారని అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ భూములపై హక్కులు పొందడానికి చట్టం ఎంతగానో దోదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైసలుగా అశోక్ గారు అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, రైతులు సంబంధిత అధికారులు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ‘అమ్మ మాట - అంగన్వాడి బాట’ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జూన్ 11:** ములుగు జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ‘అమ్మ మాట %--% అంగన్వాడి బాట’ కార్యక్రమాన్ని చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కలిసి ప్రారంభించారు. “ఆట పాటల ఒడి %--% అంగన్వాడి బడి” నినాదంతో నిర్వహించిన ర్యాలీకి మంత్రి స్వయంగా నేతృత్వం వహించారు. వేసవి సెలవుల అనంతరం అంగన్వాడి కేంద్రాలను తిరిగి ప్రారంభిస్తూ బడిగంట మోగించారు. చిన్నారులకు స్వయంగా అక్షరాభ్యాసం చేయించి, ఆప్యాయంగా వారితో మాట్లాడారు. ప్రారంభదినం సందర్భంగా చిన్నారులకు లంచ్‌లో ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ వడ్డించగా, మంత్రి సీతక్క చిన్నారులతో కలిసి భోజనం చేశారు. చిన్నారులతో సమయం వెచ్చించిన మంత్రి, వారి అవసరాలు, అభిరుచులు తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారి భవిష్యత్తుకు పునాదిగా నిలవాలన్న ఉద్దేశంతో, మెరుగైన సేవలు అందించాలంటూ అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు




## నిరుపేదలకు పక్కా ఇందిరమ్మ ఇళ్లు



**మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నంది పత్రిక 11:** ప్రభుత్వ భూములలో ఉంటున్న నిరుపేదలకు పక్కా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు గాను ప్రభుత్వ భూములలో స్లమ్స్ ను గుర్తించి నివేదికలు సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా తహాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి అదనపు కలెక్టరు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో ఉన్న మురికివాడలలో ఉన్న ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వాటిని తిరిగి నిర్మించేందుకుగాను స్థలాలను గుర్తించేందుకు తహాసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పనిచేసి నివేదిక సమర్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద శిథిలావస్థలో, ఇరుకుగా ఉన్న ఇళ్లను పునరాభివృద్ధి చేసేందుకు గాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రతి మున్సిపాలిటిలలో వార్డులలో ఉన్న స్లమ్ ఏరియాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములలో మురికివాడలలో ఉన్న ఇళ్లను గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆ కుటుంబాల సమ్మతితో నివేదికలు తయారు చేసి ఈ నెల 13వ తేదిలోగా నివేదికలు అందించాలని తెలిపారు. సర్వేలో, ప్రజలను ఒప్పించడంలో స్థానిక నాయకులను భాగస్వాములను చేయాలన్నారు. భవిష్యత్తులో అన్ని మురికివాడల నివాసితులకు అన్ని సౌకర్యాలతో పాటు గౌరవప్రదమైన గృహాలను అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ హౌజింగ్ ఈఈ రమణమూర్తి, తహాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే.



**తల తాకట్టు పెట్టిన అప్పులు తీర్చుకుంటూనే సంక్షేమ ఫలాల అమలు.**

**జిల్లాకు మరో వెయ్యి ఇండ్ల మంజూరు.**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టిక హారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.**

**అర్హులందరికీ దశలవారీగా ఇల్లు మంజూరు.**

**త్వరితగటిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి.**

**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జూన్ 11: ఇందిరమ్మ రాజ్యమంటే రాష్ట్రంలోని ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యం అని, గత పాలకులు చేసిన అప్పులను తీర్చుకుంటునే తల తాకట్టు పెట్టయినా అప్పులను తీర్చుతూ సంక్షేమ ఫలాలను అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గ ృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టిక హారం అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తున్నదని, అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా పర్యాటన లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ లకు భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇంచర్ల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణ పనులను రాష్ట్ర రెవిన్యూ, గ ృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంచర్ల ఎం. ఆర్. ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, గతంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో నిర్మించి ఇస్తామని పేదలకు సాకులు చెప్పి 10 సంవత్సరాల కాలంలో కేవలం 93 వేల ఇండ్లకు టెండర్లను పిలిచి 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసిందని, గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందమైన బొమ్మలు చూపుతూ రెండుసార్లు ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చారని తెలిపారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే నాలుగున్నర లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, ములుగు నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ కు మరో 1500 ఇండ్లు మంజూరయ్యాయని, తాను మరో వెయ్యి ఇండ్లను మంజూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి పేదలకు డబల్ బెడ్ రూమ్ లు అందిస్తామని మోసం చేశారని, నేడు ఇందిరమ్మ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడంతో దానిని ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ద ృష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి నీడని అందించడంతోపాటు కడుపునిండా తిండి తినడానికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం, ఇచ్చిన హామీలన్నిటిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని వివరించారు. జిల్లాను పూర్తిస్థాయిలో పర్యాటక ప్రాంతంగా మార్చడానికి నిధులు కేటాయించడం జరిగిందని, 70 కోట్ల రూపాయలతో రామప్పలో పనులు చేపట్టడమే కాకుండా 30 కోట్ల రూపాయలతో ఐలాండ్ అభివ ృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొంది పలు రకాల వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఇక్కడి ప్రాంతంలోని మహిళలకు ఇతర ప్రాంతాలలో ఎంతో ప్రాచుర్యం పొందిన బొంగు చికెన్ పై శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, పేదల గూర్చి ఆలోచించే ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. భద్రాచలం శాసనసభ సభ్యులు తెల్లం వెంకట్రావు



మాట్లాడుతూ మంత్రి అనసూయ సీతక్క ములుగు జిల్లాను అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం ములుగు జిల్లాలోనే నా నియోజకవర్గంలోని రెండు మండలాలు కూడా జిల్లాతో పాటు అభివ ృద్ధి చెందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. తాను కూడా ఇందిరమ్మ గ ృహంలోనే విద్యను అభ్యసించానని , అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రతి పేదవారికి ఇందిరమ్మ గ ృహాలు అందుతున్నాయని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గంలో 4500 గ ృహాలు మంజూరు అయ్యాయని ప్రతి పేదవాడికి పక్కా గ ృహం ఉండాలని ఉద్దేశంతో మరో అదనంగా 1000 గ ృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని రాబోయే కాలంలో ప్రజలు మళ్ళీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ మంజూరు, ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ మంజూరు చేయడం, వీటితో పాటుగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా ములుగు జిల్లాకు అత్యధికంగా ఇందిరమ్మ గ ృహాలు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ములుగు జిల్లాకు దాదాపు 4,900 వరకు ఇందిరమ్మ గ ృహాలు మంజూరు అయ్యాయని , జిల్లాలోని ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు ఇవ్వడం జరిగిందని, ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రజల ముందు ఉంచామని కలెక్టర్ వివరించారు. 720 ఇందిరమ్మ గ ృహాలను పైలెట్ గ్రామాలలో నిర్మాణం మొదలు పెట్టామని, వాటిలో 613 గ ృహాలకు గ్రౌండింగ్ కూడా పూర్తయిందని, 400 గ ృహాలు బేస్మెంట్ స్టేజ్ పూర్తయిందని , వాటిలో 300 గ ృహాలకు బేస్మెంట్ బిల్ లక్ష రూపాయలు కూడా అందించడం జరిగిందని పేర్కొన్నారు. చాలామంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గ ృహాల విషయంలో అనేక సందేహాలు ఉన్నాయని వాటి నివృత్తి కోసం గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యంగా బిల్లుల విషయంలో ఆందోళన కూడా ఉండేదని మొదటి విడతలో బేస్మెంట్ లక్ష రూపాయల బిల్ మంజూరు అవడంతో లబ్ధిదారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ కంపెనీకి ఇంచర్ల గ్రామంలో 12 ఎకరాల భూమిని మంజూరు

### మంత్రివర్యులు శ్రీ ధనసరి సీతక్క



ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జూన్ 11 : బుధవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణి కార్యక్రమానికి వచ్చేసిన పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివ ృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ధనసరి సీతక్క మాట్లాడుతూ జిల్లాకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ స్థలం రెవెన్యూ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో %ఌ.చీ% బయోసైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీకి ఇంచర్ల గ్రామంలో 12 ఎకరాల భూమిని మంజూరు చేయడం జరిగినది. ఈ ఆయిల్ ఫామ్ సాగు కంపెనీ ఫ్యాక్టరీ వల్ల జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. మరియు రైతులు రైతులకు లభసాటి వ్యవసాయం మారుతుందని తెలిపారు చివరగా కేవన్ బయోసైన్స్ కంపెనీ ఎండి శ్రీమతి సుధా రెడ్డి మరియు జిల్లా ఉద్యాన అధికారి %ఌ% ఆయిల్ ఫామ్ సిబ్బందితో మంత్రులకు ఎంపీ.ఎమ్మెల్యే భద్రాచలం చైర్మన్ గార్లకు సన్మానం చేయడం జరిగినది. సుధారెడ్డి ఎండి ఆయిల్ ఫామ్ కంపెనీ గారు మాట్లాడుతూ జిల్లాలో ఫ్యాక్టరీ స్థలాన్ని మంజూరు చేసిన గౌరవ మంత్రివర్యులకు జిల్లా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ములుగు జిల్లా పర్యాటన లో భాగంగా



జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ లకు భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు.

# సిబ్బంది అలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జూన్ 11 : రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పత్తిపల్లి మరియు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మదనపల్లి సెంటర్లలో తనిఖీ ని నిర్వహించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సిబ్బందిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని సిబ్బందికి తెలిపారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో ఆరోగ్య సిబ్బంది ముఖ్యపాత్ర పోషించాలని గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయపరచుకొని మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని నీటి గుంటలలో నీరు నిలువ ఉన్నట్లయితే వాటిలో ఆయిల్ బాల్ వేయాలని, త్రాగు నీటిని క్లోరినేషన్ చేయాలని, మురికి కాలువలపై టీనోపాస్సు స్ప్రే చెయ్యాలని సిబ్బందికి తెలియజేశారు అనంతరం తర్వాత సిబ్బందితో గ్రామంలో ఇంటింటి సందర్శన కావించి లార్వా కంటైనర్లను తొలగించారు. శుక్రవారం లే కాకుండా ప్రతిరోజు గ ృహ సందర్శన చేసి లార్వాలను తొలగించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో మూడు నెలల మందుల నిల్వలు ఉండేటట్లు చూసుకోవాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించి సకాలంలో షెడ్యూల్ ప్రకారము చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించే బాధ్యత ఆశా కార్యకర్తలదేని ఒకరోజు ముందస్తు టీకాలు వేయించుకునే పిల్లల దు లిస్టును తయారు చేసుకోవాలని టీకాలు వేసే కేంద్రాన్ని తెలియజేసి టీకాలు వేయించుకునేటట్లు చూడాలని ఆశా కార్యకర్తలకు మరియు ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ హెల్త్ ప్రొవైడర్స్ రజిని దీప్తి ఆరోగ్య కార్యకర్తలు ఉపేంద్ర కల్యాన భాస్కర్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయములో రాష్ట్రీయ బాల స్వస్థియా కార్యక్రమం లో పనిచేసే డాక్టర్లకు ఫార్మసి ఆఫీసర్లకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించి , వారికి ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నియంత్రణలో ఆరోగ్య శిబిరాలు నిర్వహణ పాఠశాల ఆశ్రమ ట్రైబల్ వెలేర్ పాఠశాలల్లో వైద్య శిబిరాలతో



పాటు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పోషకాహారం ప్రాముఖ్యత విద్యార్థులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలోని పిల్లల ఐక్సీంగ ఈనెల లోపు పూర్తి చేయాలని రాష్ట్ర కిషోర స్వస్థ కార్యక్రమం కార్యక్రమంలోని 11 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు ఆరోగ్య సమస్యల గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లాఉప ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ ఆర్ బి ఎస్ కే జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు మరియు ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## బీసీలకు, చైర్మన్ మల్లయ్యకు మాధవ దేశాయ్ క్షమాపణ చెప్పాలి

### టీడీపీ నాయకులు డిమాండ్



ఎమ్మిగనూరు నంది పత్రిక జూన్ 11 సందర్వం మండలానికి చెందిన మాధవ రావు దేశాయ్ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దాదాపు లక్షకు పైగా ఉన్న చూసి బీసీలను చిన్నచూపు చూసి మాట్లాడితే మాత్రం సహించేది లేదని, కురువ కులస్తులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇస్తే మీకెందుకు ఇష్టం లేదని టీడీపీ నాయకులు కురువ మల్లికేట్, రంగస్వామి నాయుడు, దామా నరసింహులు, బందే నవాజ్ ప్రశ్నించారు. ఎమ్మిగనూరు టీడీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆశీస్సులతో బీసీ సామాజిక వర్గానికి చెందిన కురువ మల్లయ్యకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పార్టీ అధిష్ఠానం నిర?యించింది తెలిపారు. 1969 నుండి నేటి వరకు ఎవరు కూడా బీసీకు చెందిన చైర్మన్ ఎవరు కాలేదని అది ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నిరూపించారు అన్నారు. చైర్మన్ గా మల్లయ్యకు ఇస్తే మాధవరావు దేశాయికి ఎందుకు ఇష్టం లేదో తెలుపాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయం తెలిసిన వ్యక్తి మల్లయ్య అని, రైతుల కష్టాలు గురించి ఆయనకు బాగా తెలుసు అన్నారు. మాధవరావు దేశాయ్ మల్లయ్య కు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్ని కులస్తులకు న్యాయం చేస్తున్నారని, పార్టీలో ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారికి ఎప్పుడు స్థానం ఉండదన్నారు. రాయచూరులో కోవర్టు రాజకీయాలు చేసింది ఎవరని సూటిగా వారు ప్రశ్నించారు. 2014-19లో నీకు మార్కెట్ యార్డ్ చైర్మన్ చేసింది ఎవరు ప్రశ్నించారు. నియోజకవర్గ బీసీలందరూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి రుణపడి ఉంటారని స్పష్టం చేశారు. అభివ ృద్ధి సంక్షేమం వైపు ఎమ్మెల్యే ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దావిద్, నరసింహులు, సాలెం, దబ్బా ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు పని..పాట లేకుండా తయారవుతున్నారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ .





## సిసి రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ శంకుస్థాపన

ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 11 నంది పత్రిక వైసిపి నాయకులు రోజురోజుకు విమాత్రం పని పాట లేకుండా దిగజారుదుతనం ప్రదర్శిస్తున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఎద్దేవా చేశారు. ఆళ్లగడ్డ పట్టణంలో బుధవారం సెయింట్ ఆన్స్ స్కూల్ నుండి అభిరుచి హోటల్ వరకు సీసీ రోడ్డు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం , ప్రజల సంక్షేమం కోసం ఎంతో కష్టపడుతూ ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ వైసీపీ నేతలు ఆ అభివ ృద్ధి గురించి ఏ రోజు మాట్లాడరుదు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కళ్ళు తిరిగి పడిపోతే ముఖ్యమైన నాయకులే రాలేదని వ్యాఖ్యలు చేయడం చూస్తే నిజంగా అంటానే వారికి ఏమాత్రం పని పాట లేదని అనిపిస్తున్నదని ఎద్దేవా చేశారు ఏం చేస్తున్నావ్ అభివ ృద్ధి పనులు వారికి కనబడడం లేదా అని ఆమె ప్రశ్నించారు సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద విద్యార్థులు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తాము గుర్తించి గతంలోనే హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. %ఞ%ూహిబిలం క్షేత్ర అభివ ృద్ధికి తాము మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎంతో కృషి చేశామని.. ఇప్పుడు కూడా రూ 25 కోట్లతో పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. మండలానికి రెండు కోట్లతో అభివ ృద్ధి కార్యక్రమాలు, చేశామన్నారు. నిరుద్యోగుల కోసం జాబ్ మేళాలునిర్వహించడంతోపాటు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మెండుగా కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివ ృద్ధిపైనే ద ృష్టి సారించారని తెలిపారు. మీడియా వారు కూడా చేస్తున్న అభివ ృద్ధిని గమనించి వార్తలు రాయాలని మీడియాను సైతం చురకలు అంటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, కౌన్సిలర్ హుస్సేన్ భాష, నక్కల దీన్నే శ్రీనివాసరెడ్డి, నారగెడ్డిపల్లి శేఖర్ రెడ్డి, ఆళ్లగడ్డ యాదవ సంఘం అధ్యక్షులు భాస్కర్ యాదవ్,నాగాంజనేయులు , మున్సిపల్ సిబ్బంది బాలస్వామి,సుబ్బరాయుడు, ఎస్సై నగినా, టిడిపి నాయకులు భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అవోపా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణ నిరాశ్రయుల వసతి గృహమునకు సామాగ్రి పంపిణీ



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 11 నంది పత్రిక ఆళ్లగడ్డ పట్టణంలోని సద్గాంకాలనీ లోని నిరాశ్రయుల వసతి గ ృహమునకు అవసరమైన రెండు సీలింగ్ ఫ్యాన్లు, నాలుగు ట్యూబ్ లైట్లు, మూడు మంచములు, మూడు పరుపులు ( సుమారు 12000/- విలువ గల) సామాగ్రిని అవోపా వారి శాశ్వతసేవనిధి ద్వారా అందజేయడం జరిగింది. అవోపా వైస్ ప్రెసిడెంట్ టంగుటూరి సత్యనారాయణ గారి ప్రథమ పత్రిక చిరంజీవి స్వప్నిక జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అవోపా ప్రెసిడెంట్ గంగిశెట్టి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జన్మదినోత్సవ సందర్భంగా ఈ సేవకార్యక్రమానికి సహకరించిన టంగుటూరి సత్యనారాయణ కుటుంబ సభ్యులను అభినందించారు. ఏపీ అవోపా వైస్ ప్రెసిడెంట్ కె ప్రభాకర్ రావు మాట్లాడుతూ నిరాశ్రయుల వసతి గ ృహమునకు అవసరమైన సామాగ్రిని అందచేయడమే కాకుండా 25 మందికి అల్పాహారం ఏర్పాటు చేసిన దాతలను అభినందించారు. గ ృహ నిర్వాహకుడు ప్రదీప్ మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే వచ్చి మా వసతి గ ృహ అభివ ృద్ధికి తోడ్పడిన అవోపా వారి సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అవోపా సభ్యులు సి పోలయ్య శెట్టి, వంకరాజారాం, గోవిందరాజులు, పలకూరుసురేష్, ప్రవీణ్ కుమార్,, ఏల్ జనార్దన, శ్రీధర్, రేపాకుల విజయ్, పాల్గొన్నారు



# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం






## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 11 నంది పత్రిక** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రోడ్ల కు భూమి పూజలు రోడ్ల ప్రారంభోత్సవాలు నేడు ఒక పండగలాగా చేసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు లోని ఆళ్లగడ్డ మండలం గూ బగుండం గ్రామంలో పంచాయతీరాజ్ నిధులు. చింతకుంట్ల గ్రామంలో ఆర్ ఎం డి నిధులతో ప్రారంభించారు. మొత్తంగా 13 కోట్ల 45 లక్షల రూపాయలు ఆళ్లగడ్డకు నిధులు రావడం జరిగిందని ప్రతి ఒక్క చోట సిసి రోడ్లు ఉండేలాగా చూసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు అభివ ృద్ధి అంటే ఏమిటో ఆళ్లగడ్డ నుండి అమరావతి వరకు చేరేలాగా చేసి చూపిస్తాను. వైసీపీ నాయకులకు మేము చేసే అభివ ృద్ధిని చూసి ముక్కు పై వేలు వేసుకునేలాగా చేస్తానని ఆమె అన్నారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రతి ఒకటి నెరవేరుస్తుందని తల్లికి వందనం త్వరలోనే అమలులోకి వస్తుందని మూడు గ్యాస్ సిలిండర్లు దీపం పథకం కింద ఇవ్వడం జరిగిందని ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలవుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు ఇవన్నీ అభివ ృద్ధి కార్యక్రమాలు కాదా ఎన్డీఏ కూటమి అభివ ృద్ధి ధ్యేయంగా అభివ ృద్ధి బాటలో పయనిస్తుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు టిడిపి నాయకులు భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## నేటి (జూన్ 12)నుంచి పాఠశాలలు పునః ప్రారంభం : విద్యా శాఖ

**అనంతపురం జిల్లా జూన్ 11 నంది తెలుగు దినపత్రిక ప్రతినిధి** నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. దీంతో ఎక్కడ చూసినా విద్యార్థుల తల్లిదండ్రులు అమ్మఒడి పైనే చర్చలు సాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో పిల్లలు పాఠశాలలకు దూరం కాకూడదు అని బడి పిల్లలు బడిలోనే ఉండాలన్న ఉద్దేశంతో చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో 12 వేల రూపాయలు గత ప్రభుత్వం జమ చేసేది. కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచార సమయంలో గత ప్రభుత్వం కేవలం కుటుంబంలో చదువుకునే ఒక విద్యార్థికి మాత్రమే 12 వేల రూపాయలు వేసిందని తాము అధికారంలోకొస్తే కుటుంబంలో ఎంతమంది బడికి వెళ్లే విద్యార్థి ఉన్నా చదువుకునే ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు తల్లుల ఖాతాలో వేస్తామంటూ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి ఏడాది అయినా కూడా కూటమి ప్రభుత్వం ఇంతవరకు అమ్మ ఒడి వేయలేదు. ఒక ఏడాది అలాగే గడిచిపోయింది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తిస్థాయిలో విధి విధానాలను చర్చించి కచ్చితంగా అమ్మ ఒడి అమలు చేస్తామని హామీ ఇచ్చారు జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థుల తల్లుల ఖాతాలోకి అమ్మఒడి డబ్బులు జమ చేస్తామన్నారు. మొత్తానికి పాఠశాలల నుండి విద్యార్థుల వివరాలు తల్లుల బ్యాంకు ఖాతాలు ఇప్పటికే సేకరించారా లేకపోతే పాఠశాలలు తెరిచిన తర్వాత విధివిధానాలు తెలిపి తల్లుల ఖాతాలోకి డబ్బులు వేస్తారా అంటూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఎంతమంది పిల్లలు ఉన్న పిల్లలందరికీ అమ్మ ఒడి వేస్తామని హామీ ఇచ్చారని దీంతో నియమ నిబంధనలు ఏ విధంగా ఉంటాయోనని పలువురు మధ్యతరగతి వారు ఆందోళన చెందుతున్నారు కేవలం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే అమ్మ ఒడి వర్తింప చేస్తారా ప్రైవేటు పాఠశాలల్లో చదివే వారికి వర్తించదా అంటూ పలువురు గ్రామీణ ప్రాంత ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఒక ఏడాది అమ్మఒడి రాకపోవడంతో ఈ ఏడాది కూడా వస్తుందో రాదో నాన్న ఆందోళన గ్రామీణ ప్రాంత ప్రజల్లో నెలకొంది పేద విద్యార్థుల విద్యాభివ ృద్ధి కోసం ఏర్పాటుచేసిన అమ్మఒడి పథకాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# కాళేశ్వరం కమిషన్ ముందు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు

**హైదరాబాద్ న్యూస్ టుడే ( నంది పత్రిక)** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మంగళవారం ఉదయం హైదరాబాద్లోని బి ఆర్ కె భవన్లో పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరయ్యారు. 2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి కేసీఆర్ మానస పుత్రికగా, కిరీట రత్నంగా పరిగణించబడే కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలపై వచ్చిన ఆరోపణలపై ఈ ప్యానెల్ దర్యాప్తు చేస్తోంది. బీఆర్ కే భవన్ వద్ద పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, "కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 100 భాగాలు ఉన్నాయి. ప్రాజెక్టులోని రెండు బ్యారేజీల వద్ద ప్రమాదం జరిగింది. త్వరలో నిజం బయటపడుతుంది. తెలంగాణ ప్రజలు సరైన సమయంలో ఈ వేదింపులకు తగిన గుణపాఠం చెబతారు. ఇది కాంగ్రెస్, బీజేపీ చేసిన దుష్ప్రచారం మాత్రమే" అని అన్నారు. 100 జన్మల తర్వాత కూడా, "ఒక రేవంత్ రెడ్డి భారీ కాళేశ్వరం ప్రాజెక్టును ఊహించి అమలు చేయ గల కేసీఆర్ స్థాయిని చేరుకోలేడు" అని కెసిఆర్ అన్నారు.

మహారాష్ట్ర సరిహద్దు మీదుగా తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి నదిపై ఉన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణలో నీటిపారుదల, పారిశ్రామిక, గృహ అవసరాలకు నీటిని సరఫరా చేస్తోంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భారీ మొత్తంలో నీరు 195 టీఎంసీ %--% మేడిగడ్డ బ్యారేజీ నుండి రావాల్సి ఉంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి 20 టీఎంసీ లు వస్తాయి. మరో 25 టీఎంసీ లు భూగర్భజలాలు తోడవుతాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జూన్ 2019లో ప్రారంభమైయి అక్టోబర్ 21, 2023న పూర్తయింది. మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్లోని 20వ స్తంభం కుంగిపోవడంతో కాంగ్రెస్,బీజేపీ విమర్శలు గుప్పించింది. ఈ సంఘటన తర్వాత కళేశ్వరం కమిషనను ఏర్పాటు చేశారు. ఆ సంఘటన జరిగినపుడు కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నారు.

**విచారణ జరిగింది ఇలా..**

అక్టోబర్ 2023లో జరిగిన ప్రమాదం తర్వాత, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ( ఎన్ డి ఎస్ ఏ ) బృందం కుంగిపోయిన స్తంభాన్ని పరిశీలించి, ప్రాజెక్టును అమలు చేస్తున్న ఎల్%ఆ%టీ కంపెనీతో సమావేశాన్ని నిర్వహించింది. ఫిబ్రవరి 13, 2024న, కాంగ్రెస్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్ట్ యొక్క "మూడు బ్యారేజీల రూపకల్పన నిర్మాణంపై క్షుణ?ంగా తనిఖీ" నిర్వహించాలని( ఎన్ డి ఎస్ ఏ) ని కోరింది. తదుపరి నెలలో తనిఖీలు, అధ్యయనం కోసం (ఎన్ డి ఎస్ ఏ) మూడు బ్యారేజీలను సందర్శించింది. ఈ సంవత్సరం ఏప్రిల్ 29న,

రాష్ట్ర ప్రభుత్వం (ఎన్ డి ఎస్ ఏ )"సరైన భౌగోళిక-సాంకేతిక దర్యాప్తులు లేకపోవడం, డిజైన్ లోపాలు, నిర్మాణ లోపాలు, మోడలింగ్ అధ్యయనాల వైఫల్యం, నిర్మాణాత్మక ఇబ్బందులకు గురికావడం, బలమైన నాణ్యత నియంత్రణ లేకపోవడం, ఆపరేషన్, నిర్వహణ వైఫల్యాలు, ఆనకట్ట భద్రతా అంశాలను విస్మరించడం జరిగింది" అని ప్రకటించింది. "కమిటీ నివేదిక మూడు బ్యారేజీలలో నిర్మాణ లోపాలను హైలైట్ చేసింది" అని ప్రభుత్వం తెలిపింది. "మేడిగడ్డ బ్యారేజీ", "బ్లాక్-7లోని స్తంభం పగుళ్ళ వచ్చాయని నివేదిక పేర్కొంది. అన్నారం, సుందిళ్ల అనే మరో రెండు ప్రాజెక్టుల కూడా "ఇలాంటి సీపేజ్ లేదా పైపింగ్ సమస్యలు వెలుగుచూశాయని తెలిపింది.

**బీఆర్ కే భవన్ వద్ద భారీ బందోబస్తు..**

ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణ నేపథ్యంలో బీఆర్కే భవన్ను పోలీసులు అష్ట దిగ్బంధనం చేశారు. ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేసి బీఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకుంటున్నారు. బీఆర్కే భవన్ను వెళ్ళే మూడు మార్గాలను పూర్తిగా మూసివేశారు. బీఆర్కే భవన్తో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. కాగా కేసీఆర్కు మద్దతుగా రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు.



## వృద్ధాశ్రమానికి గురు రాజా పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి విరాళం




**నంద్యాల జూన్ 12 (నంది పత్రిక)** నంద్యాల పట్టణం రైతు నగరంలోని గోరంట్ల చిన్న రంగమ్మ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి కుర్చీలను విరాళంగా అందించారు. పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమానికి తన వంతు చేయూత అందించారు. 15 వేల రూపాయల విలువైన కుర్చీలను వృద్ధుల కోసం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన వేడుకల కోసం డబ్బులు వెచ్చించడం కంటే పలువురికి సేవ చేయడంలోనే సంతోషాన్ని కలిగిస్తుందని చెప్పారు. అందుకోసం నా జన్మదిన రోజున వృద్ధాశ్రమానికి సహకారాన్ని అందించానని తెలిపారు. వృద్ధాశ్రమానికి ఆసరాగా నిలిచిన పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డిని ఆశ్రమ నిర్వాహకులు అభినందించారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమ్మడి కుటుంబం

**అనంతపురం జూన్ 11 నంది తెలుగు దినపత్రిక ప్రతినిధి**



ఉమ్మడి కుటుంబాలు ఎప్పుడైతే కుంటుబడి పోయాయో... అప్పటి నుండి కుటుంబ వ్యవస్థ చెదురుపోతుంది...!! అప్పట్లో మంచి చెడు చెప్పడానికి ప్రతి కుటుంబంలో పెద్దలు ఉండేవారు...!! ఆ పెద్దలు పిల్లలకు సమాజంలో చెడు నుండి దూరంగా బ్రతకడానికి కావలసిన నీతి, నైతికత నేర్పించేవారు...!! అప్పట్లో డబ్బు కొంచెం సమస్యగా ఉన్నా కూడా ఉన్నదంతా పంచుకుంటూ, అందరూ కలిసి సంతోషంగా ఉండేవారు...!! అమ్మమ్మ - తాతయ్య నానమ్మ - తాతయ్య పెద్దనాన్న - పెద్దమ్మ చిన్నాన్న - చిన్నమ్మ అత్త - మామ అక్క - బావ మరదలు - తమ్ముడు వదిన - అన్నయ్య చెల్లి - బావ గారు మేనమామ - మేనత్త మేనకోడలు - మేనల్లుడు

**అని ఓ బంధాల అల్లికలు ఉండేవి...!!**

పిల్లలు తప్పు చేస్తే కుటుంబమే వారిని సారీ చెప్పేంతగా, మారేంతగా తీసుకునేది...

పిల్లలకు ప్రతి ఒక్కరిలోనూ భయం, భక్తి, ప్రేమ, అభిమానం ఉండేవి...!!

కొత్తగా వచ్చే అల్లుడు కానీ, కోడలు కానీ ఆ ఉమ్మడి కుటుంబంతో సరదాగా కలసి పోయేవారు... అల్లుడికి తగిన మర్యాద కోడలికి తగిన బాధ్యత ఇలా ప్రతి దానికీ ఒక పద్ధతి ఉండేది...!! ఆ కుటుంబంలో ఒకరితో ఒకరు బాధ్యతగా మెలగడం, ఆదరించడం... అదే కారణంగా ఆ కుటుంబ పరువు మర్యాదలతో వర్ధిల్లేది...!! అలాంటి ఉమ్మడి కుటుంబాలు పెద్దల చేత నడిచే ఒక గొప్ప రథాల్లా ఉండేవి...!! ఇంటిని దేవాలయంలా చేస్తూ, పెద్దలు ఆలయ శిఖరాల్లా వెలిగేవారు...!! ఇప్పుడు వాటిని పక్కన పెట్టేశారు... పెద్దలను భారంగా భావిస్తూ దూరం చేస్తూ, వాళ్ళను ఒంటరిగా విడిచిపెడుతున్నారు... వాళ్లకేమీ లేదు... హాయిగా దేవతామూర్తుల్లా కాలం వెళ్లదీస్తున్నారు...!! ఈ నాడు స్వేచ్ఛగా బ్రతకాలని పల్లెటూర్ల నుంచి పట్టణాలకు వచ్చిన జంటలు... వాళ్లు కట్టుకున్న ఇరుకుగదులే సుఖం అనుకుంటున్నారు...!! కానీ... డబ్బు కోసం పరుగులు తీసే భర్త బాధ్యతలు మరిచిపోయిన భార్య తల్లిదండ్రులను గౌరవించలేని పిల్లలు బాగుపడటే ఒక్కుకోలేని అన్నదమ్ములు దుమ్మెత్తి పోసే బంధువులు సెల్ ఫోన్ లో పలకరించే దిక్కుమాలిన బతుకులు ఇప్పుడు మంచి చెప్పేవారు లేరు, వినేవారు లేరు...!! భయం లేదు భక్తి లేదు ప్రేమ ఒక నాటకం అభిమానం ఒక భూటకం నవ్వునీ నటిస్తూ బ్రతుకుతున్నారు... అవసరంలేని బంధాలని పట్టుకుని, అవసరమైన బంధాలని విడిచి, బందీలుగా బ్రతుకుతున్నారు...!! ప్రతి రోజూ వార్తల్లో కొన్ని సంఘటనలు చూస్తే బాధగానే ఉంటుంది.. చాలావరకు కుటుంబాలు రోడ్డున పడిపోవడానికి కారణం... మంచి చెడు చెప్పే పెద్దలు మనతో లేకపోవడం... బలమైన ఉమ్మడి కుటుంబాలను వదిలేసి, మనమే మన పునాదుల్ని బలహీనపరచుకుంటున్నాం...! ఉమ్మడి కుటుంబాలని తిరిగి స్వాగతిద్దాంమన పెద్దలను గౌరవిద్దాం తల్లిదండ్రులను ప్రేమిద్దాం మన పిల్లలకు సంస్కారం నేర్పిద్దాం...

# ఘనంగా అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బాట





**కేసముద్రం, జూన్ 11(నంది పత్రిక):** బుధవారం కల్వల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ నరేందర్ పాల్గొన్న కార్యక్రమంలో ఎగ్ బిర్యాని చేసి పెట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ప్రేమజ్యోతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, ప్రీస్కూల్ పిల్లలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు సిపి కళావతి గ్రామ పెద్దలు గండి శ్రీను, గనే యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com